పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# నిజాయితీ అధికారులూ..! అదే బాట పట్టారా..?



రెడ్డీస్ అవెన్యూలో అక్రమ నిర్మాణంలో నిరాటంకంగా పనులు..

## చట్టాలంటే విలువలేదు..! విధులంటే భయం లేదు..! ఎందుకీ యంత్రాంగం..?

- 'రెడ్డీస్ అవెన్యూ' పేరిట ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం.. రైటైపోయిందా..?
- నిర్మాణ దారునికి స్లాబ్‌ల నిర్మాణ సమయంలోనే షోకాజ్ నోటీసులు జారీ..!
- స్పీకింగ్ ఆర్డర్- రెండు సార్లు సీజింగ్‌లు మరి నిర్మాణం ఎలా పూర్తయింది..?
- హైకోర్టును ధిక్కరించిన అధికారులు..! 'సర్క్యులర్'ను కూడా బుట్టదాఖలు..

- 'మున్సిపల్-రెవెన్యూ' చర్యలు తీసుకున్న అక్రమ నిర్మాణంలో పనులు చేసుడేంది..?
- నోటీసులిచ్చిన వెంటనే పనులు పూర్తిగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలున్నాయి..!
- గతేడాది '2026 మే 2న' జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ 'సర్క్యులర్' జారీ..!
- అయినప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరు, అక్రమ కట్టడాలకే ప్రాధాన్యత..?
- నిజాంపేట్ 'రెడ్డీస్ అవెన్యూ' వెంచర్ పేరిట ప్రభుత్వ భూమి ఆక్రమణ-అక్రమ నిర్మాణం.
- రెండు సార్లు సీజ్ చేశారు..రెవెన్యూ కేసు నమోదు..అయినా యధేచ్ఛగా పనులు..

- టౌన్‌ప్లానింగ్ గుడ్డిగా పర్మిషన్ మంజూరు.. పర్యవేక్షణ లేక అదనపు అంతస్తులు..
- సర్వే నెంబర్ 109 భుత్వ భూమి కబ్జాతో నాలుగు అంతస్తుల నిర్మాణం..
- 2026 జనవరి30న,బాచుపల్లి పియస్‌లో ఫిర్యాదు చేసిన సదే ఆర్ఐ మౌనం దేనికి..?
- నిర్మాణ దశలోనే టౌన్‌ప్లానింగ్ అట్టహాసంగా 1వ సారి సీజ్..!
- నిర్మాణం పూర్తయ్యాక ఈనెల 5వ తేదీన 2వ సారి మళ్ళీ సీజ్‌చేశారు..
- అయినప్పటికీ మళ్ళీ 'నాలుగైదు' రోజులుగా పనులు వేగవంతం చేస్తున్నారు..
- ఎంతసేపూ ఈ సహకారంచే ధోరణి చర్యలేనా..? కూల్చివేతలు ఉన్నాయా..?




సీల్ తొలగించి ప్రస్తుతం పనులు చేస్తున్న దృశ్యాలు..

-4లో

ఒక అక్రమ నిర్మాణం కోసం టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేసి సహకరిస్తుంటే..! రెవెన్యూ అధికారులు ఎప్పటిలాగనే ప్రభుత్వ భూమి ఆక్రమణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని స్పష్టతను వాల్లంతట వాళ్ళే ఇస్తున్నారు.. అంటే "పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగుతూ" తనను ఎవరూ చూడటం లేదని అనుకుంటుందట అలా ఉంది.. ఇప్పుడు నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు, బాచుపల్లి రెవెన్యూ అధికారుల వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. నిజాంపేట్ 'రెడ్డీస్ అవెన్యూ' వెంచర్ ప్లాట్ పేరిట నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణం, ఆ రెండు శాఖల అధికారుల చేతివాటం బట్టబయలు చేస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇటు టౌన్‌ప్లానింగ్ సీజింగ్‌లు- అటు రెవెన్యూ కేసునమోదులు.. సిఎంసి సర్కిల్-58 డిప్యూటీ కమిషనర్- హైడ్రా కమిషనర్‌కు, చర్యల కోసం లేఖలు కేవలం, ప్రశ్నించిన వారికి చెప్పుకోవడానికే అన్నట్టు తయారైంది.. నిజాంపేట్ సర్కిల్ సిఎంసి పరిధిలో అక్రమ నిర్మాణం ఏదైనా..! బాచుపల్లి రెవెన్యూ పరిధిలో కబ్జా ఏదైనా సరే..! ముడుపులు ముట్టేవరకే చర్యల హడావుడి.. చివరికి అక్రమార్కులకే అనుకూలంగా వ్యవరిస్తున్న తీరుపై "పెన్ పవర్" దినపత్రిక ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 31:



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)
Office of the Tahsildar
Bachupally Mandal
Medchal-Malkajgiri District

No.B/81/2025 Dated:-03.02.2026

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

Whereas you are reported to be in unauthorized occupation of the land specified in the schedule below which is the property of Government U/s 24 of AP (T.A) Land Revenue Act. 1317 Fasli & therefore, You are hereby given the notice that if your desire you may before (7) days show cause either in person or in writing before the undersigned why you should not in addition to the full assessment on the land under section 3(1) of the Act to the date prescribed by the or under section 3(2) of the Act be charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or she subjected to the eviction from the land and forfeiture of the crops, products, building, construction things and deposited there on under section 6 of the said Act.


| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Nizampet | 109 | Sarkari | 7-36 | 11 Sq yds | By way of constructed Building |

In view of the above the Mandal Girdawar and GPO concerned of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Bachupally Mandal.

To
SRI MAHENDRA KUMAR CHOWDARY S/O SRI CHOUTHA RAM.
Received by
9581420063

గత ఫిబ్రవరి 5న అక్రమ నిర్మాణ దారునికి, బాచుపల్లి రెవెన్యూ షోకాజ్ నోటీసు జారీ..



DT:30.01.2026

To
Station House Officer
Bachupally Police Station

Sub:- Govt Land-Medchal-Malkajgiri District-Bachupally Mandal-Nizampet Village
Sy No.109 -Illegal Encroachment-Request to book criminal case.reg

I K Bhanu Chander working as Revenue Inspector Bachupally Mandal, it is informed that Sy No 109 of Nizampet Village Bachupally Mandal is classified as Govt land.

In this regard it is noticed that on regular inspection of Govt Land Some person Namely Sri Mahendra Kumar Choudhary R/o Plot No 32/A Sai avenue Madhura Nagar colony Nizampet were encroaching government land by way of constructing building. we stopped many times that the encroacher are not stopping the work till today still work is going on. Hence it is requested to take action against the encroacher (Sri Mahendra Kumar Choudhary Ph No: 9966098735) and requested to book FIR against the encroacher.

K.Bhanu Chander
Mandal Girdawar
Bachupally Mandal

Received on 30/01/26 at 1000hrs
Basing on the contents of petition registered a case in Cr.No.106/2026 U/S 329(3),324(3)BNS and entrusted investigation to SIP Sai Vignesh.
30/1/26
SHO Bachupally

బాచుపల్లి ఆర్ఐ, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు..

---

# కామారెడ్డి జిల్లాలో..! పోలీస్ యాక్ట్ అమలు..!

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర విజ్ఞప్తి..

- జిల్లాలో కఠిన ఆంక్షలు జారీ..! 30 రోజుల పాటు ధర్నాలు, ర్యాలీలకు బ్రేక్..!
- అనుమతి లేని ఆందోళనలకు చెక్.. జిల్లావ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలు..!
- శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు..
- ర్యాలీలు, ధర్నాలు చేస్తే చర్యలు తప్పవు.. అనుమతి లేకుంటే కేసులే..!

**కామారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 31:**
కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత దృష్ట్యా జూన్ 1 నుంచి 30 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ 1861 లోని సెక్షన్ 30, 30(ఎ) అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ వై.రాజేష్ చంద్ర వెల్లడించారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.. ప్రజల శాంతి భద్రతలకు భంగం వాటిల్లే చర్యలను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు,
వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు



వై.రాజేష్ చంద్ర.. కామారెడ్డి జిల్లా ఎస్పీ..

# రైతు డిస్కం.. 7 గంటలే విద్యుత్ ఇచ్చేలా కుట్ర



**హైదరాబాద్ పెన్ పవర్:**రైతు డిస్కం.. అన్నదాతల పాలిట శాపంగా మారనుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ డిస్కం వల్ల తాగునీటి ప్రాజెక్టులకు కూడా కరెంట్ కోతలు వస్తాయని చెప్పారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు."ప్రస్తుతం రైతులకు రోజుకు 13 గంటలకు మించి కరెంట్ ఇవ్వట్లేదు. రైతు డిస్కం ఏర్పాటుతో 7-8 గంటలే ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారు. గుజరాత్‌లో రైతులకు 7 గంటలే విద్యుత్ ఇస్తున్నారు. బడే భాయి మోదీ విధానాలనే అమలు చేసేందుకు ఛోటా భాయి యత్నిస్తున్నారు. రైతు డిస్కంలో సౌర విద్యుత్ మాత్రమే ఇస్తామని జీవోలో పేర్కొన్నారు. ఆ విద్యుత్‌తో ఎత్తిపోతల ప్రాజెక్టుల మోటార్లు ఎలా నడుస్తాయి?"అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నిజాయితీ అధికారులూ..! అదే బాట పట్టారా..?


పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
దుండిగల్ చిన్నదామెర చెరువు కింద వరి ధాన్యం పంట పొలాలు..
వాళ్ళు సీజ్ చేశారు..! వీళ్ళు కేసు పెట్టారు..!
- చివరికి హైడ్రా కమిషనర్‌కు లేఖ కూడా రాశారు..!
- అయినా..! ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారైంది..
- అక్రమ నిర్మాణాలపై చర్యల ఊసేలేదు..! అధికారులకు ఆలోచనే లేదని స్పష్టం..
- నిరాటంకంగా నిర్మాణం పూర్తి చేశారు..! ఇందులో చర్యలేవి ఏసిపి-టిపిఎస్..?
- సమర్థించుకునే సాకులు కాదు..! విధుల్లో పారదర్శకత కూడా ఉండాలి కాదా..!
- పర్మిషన్ "రివోక్" చేయమని రెవెన్యూ రాసిన లేఖ..! బుట్టదాఖలేనా ఏసిపి..?
- అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే..? "కట్టుకథ" వినిపించడమేనా..?విధుల పారదర్శకత..?
- నిర్మాణ చట్టాలు నిబంధనలు అమలు చేస్తున్నారా..? ఉల్లంఘిస్తున్నారా..?
-4 లో
బాలికన
దుండిగల్
-5లో
epaper.penpower.in | 2026-05-21 | Page: 1
For more details, visit epaper.penpower.in




నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు బిల్డింగ్‌ను మొదటి సారి సీజ్‌చేసిన ఫొటో..







నిర్మాణం తుది దశకు వచ్చాక 2026 మే-5వ తేదిన రెండవ సారి సీల్ వేసిన దృశ్యం..

**అధికారుల విధుల్లో పారదర్శకత రోజురోజుకు నశించి పోతుంది.. అనటానికి నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులను ఉదాహరణగా చెప్పవచ్చు..! నిజాయితీ గల అధికారులే అయితే, ఎవరి ఫిర్యాదులు అవసరం లేదు..! ఏ పత్రికల్లోనూ వార్తలు రాకుండానే చర్యలు తీసుకోవచ్చు.. కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారనో..! ఓ పత్రికలో వార్త వచ్చిందనో "షోకాజ్ నోటీసులు-స్పీకింగ్ ఆర్డర్లు- రెండేసి మార్లు సీజింగ్‌లు" చేస్తున్న నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరును గమనిస్తేనే తెలుస్తోంది.. ఏమేరకు అవినీతి జరుగుతుందో స్పష్టమవుతుంది..? అంటూ పలువురు విమర్శిస్తున్నారు.. నిజాంపేట్ సర్కిల్ అధికారుల వ్యవహార శైలి ఇలా ఉండగా..! బాచుపల్లి రెవెన్యూ అధికారులు రెండాకులు ఎక్కువే చదివారని ఎద్దేవా చేస్తున్నారు.. ప్రభుత్వ భూమి కబ్జాను గుర్తించారు..! బాచుపల్లి పియస్‌లో ఫిర్యాదు చేశారు, ఎఫ్ఐఆర్ నమోదైంది.. నిర్మాణ అనుమతుల రద్దుకు నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి డిప్యూటీ కమిషనర్‌కు లేఖ రాశారు.. చర్యలు చేపట్టడానికి హైడ్రా కమిషనర్‌కు, స్కెచ్ మ్యాప్‌తో లెటరు కూడా పంపించారు.. అయినప్పటికీ రెండు శాఖల సమన్వయ లోపమా..? లేక సమిష్టి సహకారమా..? తెలియదు కానీ..! అక్రమ నిర్మాణంగా పేర్కొన్న రెండు శాఖలు, నిరాటంకంగా పనులు సాగుతుంటే..! మౌనంగా ఉండటం, నిర్మాణం పూర్తికావడానికి ముడుపులే ప్రధాన కారణం కావచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు..**

## అట్టహాసంగా రెవెన్యూ కేసునమోదు.. ఆపై మౌనం..!

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి పరిధి 'రెడ్డీస్ అవెన్యూ' వెంచర్‌లోని సంబంధిత అక్రమ నిర్మాణంలో ప్రభుత్వ భూమి ఉందన్న ఫిర్యాదులు..! బాచుపల్లి ఎమ్మార్వో ఆదేశాలతో సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులు, సదరు బిల్డింగ్ ప్రభుత్వ భూమి ఆక్రమణతో నిర్మిస్తున్నట్టు గుర్తించారు.. సర్వేయర్ స్కెచ్ ప్లాన్ సిద్ధం చేశారు.. బాచుపల్లి తహశీల్దార్ ఆదేశానుసారం, ఏరియా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) భానుచందర్, కబ్జాదారుడు మహేంద్ర కుమార్ చౌదరీపై, బాచుపల్లి పోలీసులకు "2026 జనవరి 30న" ఫిర్యాదు చేశారు.. దీంతో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఇదిలా ఉండగా సంబంధిత అక్రమ నిర్మాణం అనుమతులు రద్దుకు నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు..! అక్రమ నిర్మాణంపై చర్యలకు హైడ్రా కమిషనర్‌కు లేఖ రాశారు..అక్రమ నిర్మాణంపై పేపర్‌లకే పరిమితమైన చర్యలు, భౌతికంగా కూల్చివేతలు చేపట్టక పోవడం పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

- 3 పేజి తరువాయి

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండలం- నిజాంపేట్ సర్కిల్-58 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒక అక్రమార్కునికి అధికారుల సహకారం అంతా ఇంతా కాదు.. ప్రజలకు కనిపించే విధంగా తూతూ మంత్రపు చర్యలు తీసుకున్నా..! పరోక్షంగా అక్రమ నిర్మాణానికి బహిరంగంగానే సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది..? ఈ రెండు శాఖలు (రెవెన్యూ-మున్సిపల్) అధికారుల నిర్వాహకంతో, ఒక అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కేవలం పత్రాలకే ప్రధాన్యత ఇచ్చిన నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సంబంధిత ప్లాట్ సరిహద్దులో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ, అభ్యంతరం వ్యక్తం చేయకుండా, గుడ్డిగా అనుమతులు జారీచేశారు.. బహుశా 'సైట్ వెరిఫికేషన్' అధికారులకు 'సైట్' (దృష్టి లోపం) ఉందేమోనని భావిస్తున్నారు.. పర్మిషన్ రెండంతస్తులు తీసుకుని, అదనంగా మరో 2 అంతస్తులు నిర్మిస్తుంటే, టౌన్‌ప్లానింగ్ చోద్యం చూశారు.. పత్రికల్లో వస్తున్న వార్తలకు పోరుపొడలేక, టౌన్‌ప్లానింగ్ అధికారులు రెండు సార్లు సీజ్‌చేసి చేతులు దులుపుకున్నారు.. భౌతిక చర్యలు (కూల్చివేతలు) ప్రస్తావనే లేకపోవడం అధికారులు అవినీతి బాట పట్టారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ వ్యవహారంలో ముడుపులు స్వీకరించి తమవంతుగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.. నిజాయితీ పరురులుగా 'డప్పు' కొట్టుకునే అధికారులూ..! అవినీతి బాటను ఎంచుకున్నారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అక్రమ నిర్మాణంలో నిరాటంకంగా కొనసాగుతున్న పనులకు నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి-బాచుపల్లి రెవెన్యూ అధికారుల సమాధానం..?

**స్థానికుల ఫిర్యాదుతో నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, Lr.No:G1/567/NMC/2025 నుండి బాచుపల్లి ఎమ్మార్వోకు 2025 నవంబర్ 20న సర్వేకు లేఖ.. నిజాంపేట్ సర్కిల్ నుండి అక్రమ నిర్మాణ దారునికి షోకాజ్ నోటీసు నెంబర్: 28/UC/TPS/W-276/C-58/GHMC/2026 ఆఫ్ డిప్యూటీ కమిషనర్, నిజాంపేట్ సర్కిల్-58, GHMC, 23-01-2026న జారీ చేశారు..**

**-నిజాంపేట్ సర్కిల్ నుండి స్పీకింగ్ ఆర్డర్ ఎxణజు నోటీసు నెంబర్ 28/UC/TPS/W.276/C-58/CMC/2026, తేదీ:11-02-2026 జారీ..**

**-మార్చి నెలలో మొదటి సారి సీజింగ్ ప్రక్రియ, మే5వ తేదీన రెండవ సారి సీజ్‌చేసినట్టు ఆధారాలు.. అయినప్పటికీ అక్రమ నిర్మాణంలో నిరాటంకంగా పనులు చేపట్టడంపై ప్రశ్నలు వస్తున్నాయి..**

## ముందుగా విధివిధానాలు.. తర్వాతే ఈహెచ్‌ఎస్ అమలు: ఉద్యోగ సంఘాల డిమాండ్




ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ప్రవేశపెడుతున్న నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీం (ఈహెచ్‌ఎస్) అమలుకు సంబంధించిన పూర్తి విధి విధానాలు ఇంకా ఖరారు కాకముందే ఉద్యోగుల మే నెల వేతనాల నుంచి 1.5 శాతం చందా మినహాయింపు చేపట్టడాన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియ ఇంకా 50 శాతం కూడా పూర్తి కాలేదు. ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో తరచూ మార్పులు జరుగుతుండటంతో అనేక మంది ఉద్యోగులు ఇంకా పూర్తి వివరాలు నమోదు చేయలేకపోయారు. కుటుంబ సభ్యుల అర్హత, భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే చందా మినహాయింపు విధానం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని వారు వాపోతున్నారు.

ఆరోగ్య పథకం అమలుకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, అన్ని సందేహాలకు సమాధానాలు ఇచ్చి, పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను అధికారికంగా విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా చేయకుండా ముందస్తుగా వేతనాల్లో కోతలు విధించడం ఉద్యోగుల్లో అసంతృప్తికి దారితీస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం తక్షణమే జోక్యం చేసుకుని ఈహెచ్‌ఎస్ చందా పేరిట జరుగుతున్న వేతన కోతలను నిలిపివేసి, పూర్తి స్థాయి విధివిధానాలు ప్రకటించిన తర్వాత మాత్రమే అమలు చర్యలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్, ఎస్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. సదానందం గౌడ్, జుట్టు గజేందర్, టీఆర్టీఎఫ్ అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, తపస్ అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్యలు డిమాండ్ చేశారు.

## IPL విక్టరీ.. సంబరాలతో దద్దరిల్లిన బెంగళూరు, హైదరాబాద్, వైజాగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ఫైనల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ) మరోసారి విశ్వరూపం ప్రదర్శించి బ్యాక్-టు-బ్యాక్ ఛాంపియన్స్‌గా అవతరించింది. ఉత్కంఠభరితంగా సాగిన తుది సమరంలో గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో ఊదేశింది. 2025లో తొలి టైటిల్ గెలిచిన ఆర్‌సీబీ, ఇప్పుడు 2026లోనూ వరుసగా రెండో ఏడాది కప్పు కొట్టడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ చారిత్రాత్మక విజయం అనంతరం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు నగరం మొత్తం ఆర్‌సీబీ ఫ్యాన్స్ సంబరాలతో దద్దరిల్లిపోయింది. బెంగళూరులోని చిక్‌పేట్, ఎంజీ రోడ్, కృష్ణరాజపురం వంటి ప్రధాన ప్రాంతాలన్నీ ఆర్‌సీబీ జెండాలు, నీలం-ఎరుపు రంగులతో నిండిపోయాయి. రాత్రి వేళ అభిమానులు రోడ్లపైకి చేరి ట్రాఫిక్‌ను బ్లాక్ చేస్తూ "ఈ సాలా కప్ నమ్దే" (ఈసారి కప్పు మనదే) అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు. మరోవైపు ఆర్‌సీబీ క్రేజ్ తెలుగు రాష్ట్రాల్లోనూ స్పష్టంగా కనిపించింది. వైజాగ్‌లోని బీచ్ రోడ్ ఏరియాలు అభిమానుల కోలాహలంతో సందడిగా మారగా, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్, బంజారా హిల్స్, ఎస్ఆర్ నగర్, స్టూడెంట్ హబ్‌లలో యువత బైక్ ర్యాలీలతో హంగామా చేశారు. స్థానిక సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సైతం విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ మరియు ఆర్‌సీబీ అద్భుతమైన విక్టరీని స్పోర్టివ్‌గా తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకోవడం విశేషం.

# మహానాడును విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

**జీకే వీధి టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 31:** జీకే వీధి మండలంలో మే 27, 28 తేదీల్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వహించారని, మానవ వనరుల, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను స్మరించుకుంటూ మహానాడు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. మహానాడు కార్యక్రమాల విజయానికి సహకరించిన పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల, పంచాయతీ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, టీడీపీ కుటుంబ సభ్యులందరికీ పొత్తూరు కొండలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఇండియన్ ఆర్మీ సేవలో ఆదివాసి గిరిజన బిడ్డ.



**కొయ్యూరు,పెన్ పవర్ మే 30:** మండలంలోని బంగారంపేట గ్రామానికి చెందిన యువకుడు ఇండియన్ ఆర్మీలో తన సేవలు అందించేందుకు సిద్ధం అయ్యాడు. దీంతో ఆ గ్రామంలో ఆ ఆర్మీ సేవలందించే ఆ యువకునికి హారతులు పట్టి ఆతనిని అశ్విరధించారు. కొయ్యూరు మండలం బంగారంపేటకు గ్రామంలో మాజీ సర్పంచ్ పాంగి రాజబాబు ఉమా మహేశ్వరి దంపతుల రెండవ కుమారుడు పాంగి కృష్ణవంశీ గత ఏడాది ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయ్యి కృష్ణవంశీ ట్రైనింగ్ పూర్తి చేశాడు. ఇతనికి ఆర్మీ సేవలకు రావాలని ఆదేశాలు జారీ కావటంతో ఆదివారం ఇక్కడ నుండి బయిలదేరాడు . కొయ్యూరు మండలం నుంచి ఇండియన్ ఆర్మీ సేవలో గిరిజన బిడ్డ వెళుతున్న నేపథ్యంలో అతనిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది యువత అందరు మరెన్నో సేవలు అందించాలని కోరుతూ పలువురు రాజకీయ నేతలైన మాజీ జీసిసి చైర్మెన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎంవివి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కాకురీ చంద్రరావు, మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపిపి కొలిసింగి సత్యనారాయణ, ఐటిడిపి ఇంచార్జి కురుజు శ్రీను, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామూర్తి గ్రామస్తులు,శ్రేయోభిలాషులు అగ్ని వీర్ కు వెళుతున్న కృష్ణవంశీ కు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## 42 ఏళ్ల స్వామిసేవకు ఘన సత్కారం

- సింహాచలంలో కేశఖండనశాల ఉద్యోగికి భావోద్వేగ వీడ్కోలు



**సింహాచలం, పెన్ పవర్, మే :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య సన్నిధిలో 42 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలు అందించిన కేశఖండనశాల ఉద్యోగి అడివరపు కృష్ణ పదవీ విరమణ పొందిన సందర్భంగా సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నాలుగు దశాబ్దాలకు పైగా స్వామివారి సేవలో తరించిన ఆయనకు అధికారులు, సహచర ఉద్యోగులు, భక్తులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. అడివరపు కృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసరావు, పర్యవేక్షణ అధికారి జి.వి.ఎస్.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది. అనంతరం వారు స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు పాల్గొని అడివరపు కృష్ణను శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "42 సంవత్సరాల పాటు భక్తిశ్రద్ధలతో, నిబద్ధతతో స్వామివారి సేవలో కొనసాగడం గొప్ప విషయం. కేశఖండనశాలలో ఆయన అందించిన సేవలు దేవస్థాన చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. అనంతరం అడివరపు కృష్ణకు సంబంధించిన పదవీ విరమణ ప్రయోజనాలను పూర్తిగా అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, అర్చక స్వాములు, ఉద్యోగులు, సహచర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు. పుష్పగుచ్ఛాలు, శేషవస్త్రాలతో సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సేవా ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అడివరపు కృష్ణకు స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు.

## గాజువాక బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన కలెక్టర్



**మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటింపు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 31 :** గాజువాక సమీపంలో ఆదివారం తెల్లవారుజా మున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గా యపడిన బాధితులను జిల్లా కలెక్టర్ ఎం. అభి షిక్త్ కిశోర్ ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగా త్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, బాధితులకు అత్యుత్త మ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున ప్రతి మృ తుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబా లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఆదివారం ఉదయం సుమారు 4:10 గంటల సమయంలో జాతీయ రహదారిపై గాజువాక పోలీస్ స్టేషన్ సమీపంలో రాజమండ్రి నుంచి పార్వతీపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, పంక్చర్ కారణంగా రోడ్డుపై నిలిచివున్న లారీని ఢీకొట్టినట్లు కలెక్టర్ తెలిపారు. బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారని, ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి నట్లు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్సులు, రెస్క్యూ బృందాలు వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు తెలి పారు. తీవ్రంగా గాయపడిన వారిలో ఒకరి పరి స్థితి విషమంగా ఉన్నప్పటికీ వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారని, మిగిలిన ఏడుగురు క్షతగాత్రులు ప్రమాదం నుంచి బయటపడి స్థిరం గా ఉన్నారని వివరించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఇప్పటికే సమాచారం అందించామ ని, బాధితులకు అవసరమైన అన్ని వైద్య, ఇతర సహాయ చర్యలను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు విధుల్లో ఉన్నారని, తునిలో డ్రైవర్ మార్పు జరిగిన అనంతరం వెనుక కూ ర్చున్న డ్రైవర్ ప్రమాదంలో మృతి చెందగా, బ స్సు నడుపుతున్న మరో డ్రైవర్ గాయపడి చికి త్స పొందుతున్నారని చెప్పారు. ఆయన ప్రాణా పాయం నుంచి బయటపడ్డారని వెల్లడించారు.

ప్రభుత్వం తరఫున బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామ ని, వారి కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## పొగాకు కు దూరంగా ఉండండి- ఈగల్ సిఐ దేముళ్ళు.


**చింతపల్లి పెన్ పవర్ మే 31.** పొగాకు మరి పొగాకుతో తయారయ్యే ఉత్పత్తులకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఈగల్ సీఐ దేముళ్ళు అన్నారు. రాష్ట్ర ఐజిపి ఆకే రవికృష్ణ, ఈగల్ ఐ జి పి ఎం మహేశ్వర రాజు, ఈగల్ స్పెషల్ అడ్మినిస్ట్రేషన్ కె నాగేష్ బాబు ఆదేశాలతో సీఐ దేముళ్ళు ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం జీకే వీధి మండలం జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ మణిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు త్రాగడం వలన కలిగే నష్టాలను తెలియజేశారు. పొగాకు తయారయ్యే ఖైని, గుట్కా, సిగరెట్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, సామూహిక పనుల గురించి వివరించారు. డ్రగ్స్ వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యం పై వచ్చే ప్రభావాలను నేరచరిత్ర పై ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసులలో ఇరుక్కుంటే ఎదురయ్యే పరిణామాలు మరియు శిక్షల గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. గంజాయి సంబంధిత సమాచారం తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని, సమాచారం అందించిన వివరాలు గోప్యంగా




ఉంచబడతాయి అన్నారు. అనంతరం పొగాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## కళాశాలలో సీట్లులేక వలస వెళుతున్న విద్యార్థులు.!

- గిరిజన విద్యార్థులకు కళాశాల సీట్లు పెంచాలి
- పదో తరగతి దాటితే చదువు ఆగొద్దు.
- ప్రభుత్వం వెంటనే స్పందించి సీట్ల భరోసా కల్పించాలి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 31.** పదో తరగతి చదువు దాటితే చదువు ఆపకుండా గిరిజన విద్యార్థులకు కళాశాలలో సీట్లు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ..గిరిజన యువత నేడు విద్యారంగంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని, పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత ఉన్నత విద్యను కొనసాగించే దశలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని నీలకంఠం ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకోవాలనే ఆసక్తి, సామర్థ్యం ఉన్న వందలాది మంది గిరిజన విద్యార్థులకు కూడా ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో తగినన్ని సీట్లు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అడ్మిషన్ల సమయంలో సీట్ల కొరత సమస్య పునరావృతమవుతూనే ఉందని, అయినప్పటికీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ తగిన ప్రణాళికలు రూపొందించడం లేదని విమర్శించారు. దీని ఫలితంగా పదో తరగతి తర్వాత అనేక మంది గిరిజన విద్యార్థులు మధ్యలోనే చదువులకు దూర మవుతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు లేక నిరాశకు గురవుతూ, తమ తల్లిదండ్రుల కలలు మరియు ఆకాంక్షలకు విరుద్ధంగా కూలి పనులకు, వలస బాట పడుతున్నారని, ఇది కేవలం ఒక విద్యా సమస్య మాత్రమే కాదు, గిరిజన సమాజ భవిష్యత్తుకు, ఆత్మగౌరవానికి సంబంధించిన కీలకమైన అంశం అని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, గిరిజన మండల కేంద్రాల్లో కొత్త ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న కళాశాలల్లో అదనపు సెక్షన్లు ఏర్పాటు చేసి సీట్లను యుద్ధప్రాతిపదికన పెంచాలనీ, హాస్టల్ వసతి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి సీటు లభించేలా సీట్ల భరోసా డ్రైవ్" చేపట్టాలని, పాఠశాల వరకు చదివించి, కళాశాల దశలో అవకాశాలు కల్పించకపోతే అది విద్యార్థుల వైఫల్యం కాదు, వ్యవస్థ వైఫల్యం అని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతకు విద్యా అవకాశాలు కల్పించడం అంటే రేపటి గిరిజన సమాజ భవిష్యత్తును బలోపేతం చేయడమేనని, రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కును గిరిజన బిడ్డలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. కావున ఈ విద్యా సంవత్సరం ఒక్క గిరిజన విద్యార్థి కూడా సీటు లేదు అనే కారణంతో చదువు మానేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం కోరారు. విద్యతోనే విముక్తి, విద్యతోనే అభివృద్ధి. గిరిజన బిడ్డల చదువు – మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## మద్యం సేవించి అతివేగం వాహనాలు నడపరాదని సూచన.

- కొయ్యూరు సీఐ,మంప, కొయ్యూరు ఎస్సై లు యువతకు అవగాహన.



**కొయ్యూరు,పెన్ పవర్ మే 30:** ద్విచక్ర వాహనాలను నడిపే వారంతా మద్యం సేవించి గానీ,అతివేగంతో గానీ ఎట్టి పరిస్థితుల్లో వాహనాలతో ప్రయాణించకూడదని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మంప ఎస్ ఐ శ్రీనివాస్ లు అన్నారు. కొయ్యూరు వారపు సంతలో ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ శ్రీనివాస్ లు ఇక్కడకు వారపు సంతకు వచ్చే మారుమూల గిరి యువతకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని, భద్రత నియమాలను పాటించాలని అన్నారు. అలాగే నాటు సారా తయారు లేదా విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి చట్టం అమలుకు సహకరించాలని తెలిపారు. మహిళల పట్ల పెచ్చుపెరిగిపోతున్న అఘాత్యాలు నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సి ఐ, ఎస్ ఐ లు సూచించారు. చట్టాలను ప్రతి పౌరులుగా బాధ్యతాయుత వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, మంప ఎస్ ఐ శ్రీనివాస్ ఏపీ ఎల్ఎస్ పి పోలీసులు పాల్గొన్నారు.

## నేడు కొయ్యూరు లో ఎమ్మెల్సీ గ్రీష్మ చే కొత్త పింఛన్ల పంపిణీ.

మండల టీడీపీ పార్టీ కార్యదర్శి తోట దొరబాబు.



**కొయ్యూరు,పెన్ పవర్ మే 31 :** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పంపిణీ చేస్తున్న పింఛన్ల ను శాసన మండలి సభ్యులు (ఎంఎల్ సి) కావాలి గ్రీష్మ చేతుల మీదుగా అధికారికంగా పంపిణీ చేయనున్నట్టు టీడీపీ పార్టీ కార్యదర్శి తోట దొరబాబు, ఎంపీడీవో జీవిడి ప్రసాద్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో సోమవారం ఉదయం ప్రారంభమై ఈ కొత్త పింఛన్ల కార్యక్రమం నిర్వహించనున్నందున టీడీపీ కూటమి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు , ఏఎంసి , చైర్మన్లు,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు సంబధిత అధికార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో ప్రసాద్, టీడీపీ కార్యదర్శి దొరబాబు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొత్తగూడెం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పుల్లయ్యకు ఘన సన్మానం



హైదరాబాద్ పెన్ పవర్: జిల్లాలో ఫైర్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన కొత్తగూడెం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పుల్లయ్య ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో విధులు నిర్వహించిన పుల్లయ్య అనేక అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ సహచరులు ప్రశంసలు కురిపించారు.

వీడ్కోలు కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ, పుల్లయ్య శాఖ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ, తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పొందిన అనుభవాలు తనకు ఎప్పటికీ మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ శాఖ అధికారులు, సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి పార్టీలో చేరిన కాంగ్రెస్- బిఆర్ఎస్ నేతలు



హైదరాబాద్ పెన్ పవర్: :నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తి భారతీయ జనతా పార్టీ మాత్రమేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,ధర్మారం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ భారీ చేరికలు జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ముచ్చింపుల గ్రామ ప్రముఖులు కక్కెర్ల సురేష్

బిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. వారితో పాటు కొత్తపెల్లి మధుకర్ శీలం ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీకి చెందిన నడిగొట్టు ధర్మేందర్,బీజేపీలో చేరారు.

ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. "గత బిఆర్ఎస్ , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ మోసపూరిత హామీలతో ప్రజలను వంచించాయి. ఏ ఒక్క హామీనీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై, నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వంపై విశ్వాసంతోనే ఇతర పార్టీల సీనియర్ నేతలు బీజేపీ వైపు వస్తున్నారు. రాబోయేది బీజేపీ శకమే" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్

- ట్రాక్టర్ ఓనర్లపై కేసు నమోదు
- అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై బానోత్ వెంకన్న




హైదరాబాద్ పెన్ పవర్: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను నర్సింహులపేట పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మండల పరిధిలోని జయపురం ఆకేరు వాగు నందు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్లు మరియు వారి ఓనర్లపై కేసు నమోదు చేసి రెండు ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను ఇసుక లోడు చేయడం కోసం సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భానోత్ వెంకన్న తెలిపారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది





- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)అధ్యక్ష కార్యదర్శులు కల్లోజి శ్రీనివాసరావు, ఎండి షఫీ
- జర్నలిస్టుల సంక్షేమం కొరకు అల్లం నారాయణ సేవలు అభినందనీయం
- టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి
- ఘనంగా రజతోత్సవ ముగింపు వేడుకలు
- బస్టాండ్ చౌరస్తా వద్ద అమరవీరులకు నివాళులు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవిలు అన్నారు. టీజేఎఫ్ సంగం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రజోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించరు . కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీజేఎఫ్ నాయకులు కల్లోజి శ్రీనివాసరావు వట్టి కొండ రవి, జిల్లా కార్యదర్శి ఎండి షఫీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అల్లం నారాయణ టీజేఎఫ్ సంఘాన్ని స్థాపించి రాష్ట్ర సాధనలో జర్నలిస్టులందరిని భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్గా ఉన్న అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణంరాజు, కృష్ణారావు, దుర్గ, పాపారావు, వీరు నాయక్, తారక్, అశోక్, శ్యామ్, రాందాస్, ఫయుం, నరేష్, కంచు శ్రీను, రామకృష్ణ, ధర్మ, కాకటి బాబు, క్రాంతి, యోహాన్, రత్నాకర్, రమణ, రామారావు, హుస్సేన్, రవీందర్, నరసింహారావు, సురేష్, మొగిలి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన డా: రాణా




హైదరాబాద్ పెన్ పవర్: టీవలే సర్వాపురం 6వ వార్డుకు చెందిన మండ వీరయ్య మరణవార్త తెలుసుకుని వారి నివాసానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరయ్య కుటుంబానికి ఈ కష్టకాలంలో భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మండ వీరయ్య గారి సేవలను స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనరు కట్ల రామచందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు జూలూరి రు మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, బిజెపి నాయకులు సామల ప్రవీణ్ కుమార్ మండ రాకేష్,రాణా ప్రతాప్ రెడ్డి డైహార్డ్ ఫ్యాన్ మండ రఘుల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎంజీఎం హాస్పిటల్ నందు మజ్జిగ పంపిణీ



హైదరాబాద్ పెన్ పవర్: ఈరోజు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో గంప. శ్రవణ్ కుమార్ 500 మంది కీ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి రోగులు వారి బంధువులు మరియు ఆసుపత్రికి విచ్చేసిన ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా ×ం= పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్స్ మాట్లాడుతూ, ప్రజా సేవే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమానికి హాజరు అయిన హ్యూమన్ రైట్స్ ఆఫీసర్స్ కోల శివరామకృష్ణ, ఆకుల సునీల్ కుమార్ మరియు సోమ మధుకర్,మార్త సందీప్ ,ఎం ప్రవీణ్ కుమార్ ూా. కళ్యాణ్,, దీ. శివ. డి. రాజు,జి ధర్మారెడ్డి పాల్గొనడం జరిగింది

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

: జిల్లా కలెక్టర్ అంకిత్.




సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ట్రిపుల్ ఐటీకి ఇద్దరు అమ్మాయిలు



హైదరాబాద్ పెన్ పవర్: పిట్లం మండలం చిన్న కొడప్గల్ జడ్పీహెచ్ఎస్కు చెందిన విద్యార్థినులు బొంతలి రమ్యశ్రీ, దొడ్ల వైష్ణవి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, పట్టుదలతో శ్రమించి వీరు ఈ ఘనత సాధించారు. దీంతో వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అగ్నివీర్‌గా గౌరారం యువకుడి ఎంపిక



హైదరాబాద్ పెన్ పవర్: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన శ్రీ రాముల శ్రీకాంత్ భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికయ్యాడు. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయంపై గ్రామస్థులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాంత్ దేశసేవకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గౌరారం గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు అగ్ని వీరుగా ఎంపికైన శ్రీకాంత్ కు అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యువకులు పోటీ తత్వంతో పట్టుదలతో ముందుకు సాగుతూ మంచి ఉన్నత స్థానంలో ఎదగాలని గ్రామంలో యువతకు సూచించారు.

# తెలంగాణలో పవన్ సభ.. విమర్శకులకు గట్టి సమాధానమా?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు మారుమోగిపోతోంది. ఆయన చుట్టూ తిరుగుతున్న రాజకీయ సమీకరణాలు, విమర్శలు, ఆరోపణలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. ప్రొఫెసర్ నాగేశ్వర్ రేపిన మాటల మంటలకు ఇటీవల పవన్ కౌంటర్ ఇచ్చారు. నాగేశ్వర్ ను అరెస్ట్ చేస్తారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే పవన్ పై తెలంగాణ వాదులు, నేతలు విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తెలంగాణ గడ్డపై పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం.. ఆయన పార్టీ విస్తరణ వ్యూహాలపై కొన్ని వర్గాల నుంచి తీవ్ర అభ్యంతరాలు, సవాళ్లు వ్యక్తమవడంతో ఇక్కడి రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

ఈ నేపథ్యంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పవన్ కళ్యాణ్ నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీ, బహిరంగ సభ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో అత్యంత ఉత్కంఠను రేపుతోంది.

### సభ వేదికగా పవన్ వ్యూహం ఏమిటి?

తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడంతో పాటు.. రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ యువత భవిష్యత్తు, ప్రజా సమస్యలపై ఈ సభ ద్వారా పవన్ కళ్యాణ్ తన గళాన్ని విప్పబోతున్నారని జనసేన శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. అయితే కేవలం ఇదొక పండుగ వాతావరణంలో జరిగే సభ మాత్రమే కాదు... దీని వెనుక బలమైన రాజకీయ సందేశం ఉందనేది విశ్లేషకుల అంచనా.

### రాజకీయ సవాళ్లు.. ప్రతిసవాళ్లు

గతంలో "తెలంగాణలో పవన్‌ను అడుగు పెట్టనివ్వం", "సభను జరగనివ్వం" అంటూ కొందరు నేతలు చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఈ సభ జరగనుండటం విశేషం. ఈ సవాళ్లకు పవన్ కళ్యాణ్ తన ప్రసంగంతో ఎలాంటి కౌంటర్ ఇస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### ప్రజా స్పందనే అసలైన సమాధానమా?

రాజకీయాల్లో విమర్శలకు మాటల కంటే ప్రజా మద్దతుతో సమాధానం చెప్పడమే అత్యంత ప్రభావవంతమైన వ్యూహం. ఇప్పుడు పవన్ కళ్యాణ్ సైతం అదే బాటలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో పవన్ కళ్యాణ్‌కు ఉన్న క్రేజ్, ఫాలోయింగ్ ఎలాంటిదో ఈ సభకు వచ్చే జనాన్ని బట్టి తేలిపోనుంది. ఏపీలో పవన్ సాధించిన విజయం తర్వాత తెలంగాణలో జనసేన ఉనికిని చాటుకోవడానికి, భవిష్యత్తు పొత్తులు లేదా ఒంటరి పోరాటానికి ఈ సభ మైలేజ్ ఇవ్వనుంది. విమర్శల మధ్య సభను విజయవంతం చేయడం ద్వారా అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపవచ్చని పార్టీ భావిస్తోంది.

### మరికొన్ని గంటల్లోనే తేలనున్న సస్పెన్స్!

గత 10 రోజులుగా సాగుతున్న రాజకీయ హైడ్రామాకు, విమర్శలకు జూన్ 2 వేదికగా తెరపడనుంది. విమర్శకుల ఆరోపణలు నిలుస్తాయా? లేక పవన్ కళ్యాణ్ సభకు తరలివచ్చే ప్రజా ప్రభంజనం ఆ విమర్శలను కొట్టుకుపోయేలా చేస్తుందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. ఏది ఏమైనా తెలంగాణ రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చర్చలకు, సమీకరణాలకు దారితీయడం మాత్రం ఖాయంగా కనిపిస్తోంది. అందరి కళ్ళు ఇప్పుడు జూన్ 2 సభపైనే కేంద్రీకృతమయ్యాయి.

# బీఆర్ఎస్ సమావేశంలో ఉద్యమకారుల ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** మేడ్చల్ పట్టణంలోని శ్రీ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం వేదికగా తెలంగాణ ఉద్యమకారుల ఆవేదన వ్యక్తమైంది. మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి సమక్షంలోనే ఉద్యమకారులు తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తమలాంటి ఉద్యమకారులను పార్టీ నాయకత్వం పూర్తిగా విస్మరించిందని వారు మండిపడ్డారు. సమావేశాలకు పిలిచినా కనీస గౌరవం ఇవ్వడం లేదని, స్టేజిపైకి ఆహ్వానించడం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను పక్కన పెట్టి పార్టీలు, కండువాలు మార్చుకుని వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం కల్పించడం బాధాకరమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడం కూడా ఒకటేనని ఆరోపించారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పదవులు, బాధ్యతలు అప్పగిస్తుండగా, పార్టీ కోసం పోరాడిన ఉద్యమకారులను విస్మరించడం సరైన విధానం కాదని ప్రశ్నించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డికి ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల గురించి ఎంత అవగాహన ఉందని నిలదీశారు. ఇకపై ఉద్యమకారుల విషయంలో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా పార్టీ అధినేత కేసీఆర్ జోక్యం చేసుకుని తమ ఆవేదనను అర్థం చేసుకోవాలని ఉద్యమకారులు ప్రవీణ్, సంజీవరావులు కోరారు. తమ గోడును మీడియా ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రంజిత్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** మండల పరిధిలోని యన్మాన్ గండ్ల గ్రామ సర్పంచ్ మల్గారి రంజిత్ కుమార్ గౌడ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర సర్పంచుల సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేయగా.. యువతలో ప్రతిభ కనబరుస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచులకు కీలక బాధ్యతలు అప్పగించారు. యన్మన్‌గండ్ల సర్పంచ్‌గా మల్గారి రంజిత్ కుమార్ గౌడ్ గ్రామ ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తూ మంచి గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్ష పదవిని అప్పగించింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, సర్పంచులు గ్రామ ప్రజలు రంజిత్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఆయన సమర్థవంతంగా పని చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గతాన్ని తవ్వి కేటీఆర్ కు దిమ్మ తిరిగేలా షాకిచ్చిన సీఎం రేవంత్





**హైదరాబాద్ పెన్ పవర్:** అందుకే అంటారు రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే అని. ఒక రాజకీయపార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. అందునా.. సదరు పార్టీలో కీలకభూమిక పోషిస్తున్న వేళ.. ఆచితూచి అన్నట్లుగా అడుగులు వేయాల్సి ఉంటుంది. అందుకే అంటారు రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే అని. ఒక రాజకీయపార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. అందునా.. సదరు పార్టీలో కీలకభూమిక పోషిస్తున్న వేళ.. ఆచితూచి అన్నట్లుగా అడుగులు వేయాల్సి ఉంటుంది. ఏదైనా కీలక అంశంలో స్టాండ్ తీసుకోవాల్సి వస్తే.. దానికి ముందు.. వెనుక జరిగే పరిణామాలు మాత్రమే కాదు.. తాను తీసుకునే స్టాండ్ తో తనకు ఎదురయ్యే తలనొప్పుల లెక్క ఎంతన్నది వేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ఏ చిన్న తప్పు జరిగినా అందుకు చెల్లించాల్సిన మూల్యం భారీగా ఉంటుంది. ఇప్పుడు బీఆర్ఎస్ కీలక నేత కేటీఆర్ అలాంటి పరిస్థితే ఎదుర్కొంటున్నారు.

తెలంగాణ ఉద్యమం.. రాష్ట్ర ఏర్పాటు వెంటనే రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న వేళలో చోటు చేసుకున్న ఎన్నో పరిణామాల్ని పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అమీర్ పేట చౌరస్తా.. మైత్రివనానికి సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించి.. రేవంత్ సర్కారు నిర్ణయాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పు పట్టటం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహం పేరుతో తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసే ప్రయత్నం చేశారు. అయితే.. ఆ తీరుకు చెక్ పెట్టే ప్రయత్నం చేసిన సీఎం రేవంత్.. శనివారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టి సందర్భంగా కేటీఆర్ కుదిమ్మ తిరిగేలా షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే.. బీఆర్ఎస్ విమర్శిస్తోంది..తప్పు పడుతోందన్న సీఎం రేవంత్.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాల మాటేమిటి? అంటూ పాత లెక్కను కొత్తగా తెర మీదకు తీసుకొచ్చారు. నిజానికి అమీర్ పేట చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్.. తాము ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎందుకు పెడుతున్నామన్న విషయంపై సుదీర్ఘంగా వివరణ ఇస్తూ.. తమ చర్యను బలంగా సమర్థించుకున్నారు.

ఎవరు అవునన్నా..కాదన్నా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు అభిమానించి.. ఆరాధించే అతికొద్ది నేతల్లో ఎన్టీఆర్ ఒకరు. ఆయన ఇమేజ్.. ప్రాంతాలకు.. సెంటిమెంట్లకు అతీతంగా ఉండటమే కాదు.. రాజకీయ పార్టీల పరిధిని దాటిన అభిమానం ఉంటుంది. అలాంటి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసే వేళలో.. తాము తీసుకోవాల్సిన స్టాండ్ ఏమిటన్న దానిపై కేటీఆర్ సరైన కసరత్తు చేయలేదనే చెప్పాలి. ఎందుకంటే.. ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటును తప్పు పట్టే కేటీఆర్.. అందుకు అందరూ అవుననే ఒక వాదనను వినిపించాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో ఆయన సక్సెస్ కాలేదని చెప్పాలి.

ఇదంతా ఒక ఎత్తు అయితే.. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. 'ఎటీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే విమర్శలు చేసే వారు.. వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిందేంటి? ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పెట్టినప్పుడు కేటీఆర్ ఎవరు చంక నాకారు? కమ్మ సంఘానికి పది ఎకరాల భూమి ఇచ్చినప్పుడు ఏం చేశారు? ఎన్టీఆర్ పేరు పెట్టుకొని కేటీఆర్ ఓట్లు అడుక్కోవటం ఎందుకు?" అంటూ తన మాటలతోనే ఉతికి ఆరేసేంత పని చేశారు. నిజానికి సీఎం రేవంత్ మర్చిపోయారు కానీ.. హైదరాబాద్ మహానగరం పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించటం.. అందుకు బీఆర్ఎస్ నేతలు అండగా నిలవటాన్ని మర్చిపోకూడదు.ఇలాంటి ఘన చరిత్ర తమ వెనుక పెట్టుకొని.. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని వ్యతిరేకించటం ఎలాంటి రాజకీయ ఎత్తుగడ అవుతుందన్నది కేటీఆర్ ఆలోచించారన్నది ఒక ప్రశ్న. కొన్ని అంశాల విషయంలో దూకుడు పనికి రాదు. ఆచితూచి అన్నట్లు స్పందించాల్సి ఉంటుంది. దీనికి తోడు వాతావరణం తమకు అనుకూలంగా లేని అంశాల విషయంలో తొందరపాటు కంటే వేచి చూసే ధోరణి చాలా ముఖ్యం. ఆ విషయాల్లో కేటీఆర్ తరచూ ఫెయిల్ కావటం బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారిందన్న మాట వినిపిస్తోంది. దీనికి తోడు.. సీఎం రేవంత్ లాంటి నాయకుడ్ని తక్కువగా అంచనా వేయటం కేటీఆర్ కు శాపంగా మారిందని చెప్పాలి. తాము స్టాండ్ తీసుకునే అంశాల్లో రేవంత్ ఏ స్థాయి వరకు వెళతారన్న విషయాన్ని అంచనా వేయటంలో టీం కేటీఆర్ మరింత జాగ్రత్తగా మదింపు చేయాల్సిన అవసరాన్ని ఎన్టీఆర్ విగ్రహ ఉదంతం చెప్పకనే చెప్పిందని చెప్పాలి.

# 'విద్యుత్ మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయం' ఒక్క మాటలో తేల్చేసిన సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** తాము వ్యవసాయ రంగానికి విద్యుత్ బోర్డు పెట్టే ఉద్దేశాన్ని వివరంగా చెప్పిన ఆయన.. చివర్లో తమ రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్న ఆరోపణలకు సింగిల్ లైన్ సవాల్ తో నాకౌట్ పంచ్ తరహాలో విసిరిన ఆయన మాటలు ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పరిస్థితి.

నాకౌట్ పంచ్ అంటే తెలుసా? బాక్సింగ్ క్రీడలో ప్రత్యర్థిని స్పృహ తప్పేలా విసిరే శక్తివంతమైన పంచ్. దీని దెబ్బకు ప్రత్యర్థికి దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా చేయటమే కాదు.. ఈ తరహా పంచ్ పడిన తర్వాత చాలామంది కోలుకొని గేమ్ ను కొనసాగించటం కష్టంగా ఉంటుంది. అలాంటి శక్తివంతమైన పంచ్ ను రాజకీయాల్లో విసిరారు సీఎం రేవంత్. గడిచిన కొద్దిరోజులుగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు అంటూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ రచ్చ తెలిసిందే. దీనికి విరుగుడుగా సీఎం రేవంత్ తన సుదీర్ఘ వివరణతో పాటు.. తమ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యను సమర్థించుకున్నారు. తాము వ్యవసాయ రంగానికి విద్యుత్ బోర్డు పెట్టే ఉద్దేశాన్ని వివరంగా చెప్పిన ఆయన.. చివర్లో తమ రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్న ఆరోపణలకు సింగిల్ లైన్ సవాల్ తో నాకౌట్ పంచ్ తరహాలో విసిరిన ఆయన మాటలు ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పరిస్థితి.ఇలాంటి వేళ ఏర్పాటు చేసిన మీడియా ఇష్టాగోష్టిలో ఆయన తమ ప్రభుత్వ విధానాల్ని వివరంగా వెల్లడించటమే కాదు.. వ్యవసాయ రంగానికి ఏర్పాటు చేస్తున్న విద్యుత్ డిస్కమ్ ఉద్దేశాన్ని చెప్పుకొచ్చారు. ఉచిత విద్యుత్ వల్ల విద్యుత్ సంస్థలు నష్టాల బారిన పడుతున్నయన్న మాటతో అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని.. విద్యుత్ పంపిణీ నష్టాలకు చెక్ చెప్పకుండా.. దాన్ని రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోటాలో వేస్తున్న వైనాన్ని ప్రస్తావించారు. నిజానికి సీఎం రేవంత్ చెప్పిన ఈ మాట అక్షర సత్యం.

విద్యుత్ రంగం మీద కించిత్ అవగాహన ఉన్న వారంతా ఈ వాదనలో నిజాన్ని గుర్తిస్తారు. ఈ నేపథ్యంలో అసలు రైతులకు సరఫరా చేస్తున్న విద్యుత్ ఎంత? అన్నది తేలితే.. పంపిణీ నష్టం లెక్క నీళ్లకు నీళ్లు.. పాలకు పాల మాదిరి లెక్క తేలిపోయే పరిస్థితి. ఇదంతా చేయాలంటే వ్యవసాయ రంగానికి పంపిణీ చేసే విద్యుత్ లెక్క తేల్చేందుకు బోర్డు అవసరం. అందుకే విద్యుత్ బోర్డు ఏర్పాటు చేసే ఆలోచనలో రేవంత్ సర్కారు ఉంది.అయితే..దీనికి విపక్ష బీఆర్ఎస్ చెబుతున్న భాష్యం ఏమంటే.. విద్యుత్ డిస్కమ్ ఏర్పాటు చేసిన తర్వాత వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడతారని.. ఆ తర్వాత బిల్లులు వేస్తారన్న వాదనకు తెర తీసింది.

వ్యవసాయానికి అందించే విద్యుత్ లెక్కను పారదర్శకంగా ఉండేలా చేయటం కోసం రైతు డిస్కమ్ లను ఏర్పాటు చేయనున్నట్లుగా సీఎం వెల్లడించారు. రైతు డిస్కంలో ఎత్తిపోతల పథకాలు.. పంపుసెట్లు.. మెట్రో వాటర్ వర్క్స్.. మిషన్ భగీరథ నీటి సరఫరాను కూడా చేర్చామన్న ముఖ్యమంత్రి..కీలక విషయాన్ని వెల్లడించారు. పీక్స్ అవర్స్ లో విద్యుత్ కొనుగోలు చేస్తున్న డిస్కమ్ లు.. ఆ ఖర్చును రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ లెక్కలో వేస్తున్న తీరును ప్రస్తావించారు. తమ ప్రభుత్వం చెబుతున్నట్లుగా.. రైతు డిస్కమ్ ఏర్పాటు చేసిన తర్వాత ఇలాంటి పని చేయటానికి అవకాశం ఉండదన్నారు.రైతులు పగటిపూట 90 శాతం విద్యుత్ వాడితే.. రాత్రివేళలో కేవలం 10 శాతం విద్యుత్ వాడతారని.. కానీ ఇప్పుడు లెక్కలు అందుకు భిన్నంగా అధికారులు చూపిస్తున్నట్లు చెప్పారు. విపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా రైతు డిస్కమ్ ఏర్పాటుతో 24 గంటలూ రైతుకు కరెంటు సరఫరా ఉండదన్న వాదనలో నిజం లేదన్న ఆయన.. ఎప్పటిలానే 24 గంటలూ విద్యుత్ సరఫరా ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ సంస్థల్లో బాధ్యత.. నాణ్యత.. పారదర్శకత పెంచేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నట్లుగా స్పష్టం చేసిన సీఎం రేవంత్.. బీఆర్ఎస్ చెబుతున్నట్లుగా రైతు డిస్కంను ప్రైవేటీకరిస్తామన్న మాటలో నిజం లేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ హామీని 1999 ఎన్నికల్లో ఇచ్చామని.. గడిచిన ఇరవై ఏళ్లలో ఏడు గంటల నుంచి 24 గంటల వరకు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అందుకే.. రైతు డిస్కం విషయంలో తన కమిట్ మెంట్ ను స్పష్టం చేసేందుకు సీఎం రేవంత్ చేసిన సవాలు ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారింది. రైతు డిస్కం మీద రచ్చకు ఆయన ఫుల్ స్టాప్ పెట్టేలా వ్యాఖ్యలు చేశారు. తాము కానీ వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని.. ఒకవేళ తాము విద్యుత్ మీటర్లు పెట్టకుంటే బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటుందా? అంటూ సూటి సవాలు విసిరారు. ఈ ఒక్క మాటతో వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్ల పెట్టే ఉద్దేశమే తనకు లేదన్న విషయాన్ని కేటీఆర్ తేల్చేశారని చెప్పాలి. మీటర్ల పేరుతో రైతులను గందరగోళానికి గురి చేసేలా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ కు నోట మాట రాకుండా నాకౌట్ పంచ్ తరహాలో విసిరిన రేవంత్ సవాలు ఇప్పుడు సంచలనంగా మారిందని చెప్పక తప్పదు.

# కూటమి మంత్రి సామాన్యుడు కాదు సుమా !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో 2024 ఎన్నికల్లో బీజేపీ నుంచి సత్య కుమార్ యాదవ్ అనంతపురం జిల్లా ధర్మవరం అసెంబ్లీ సీటు నుంచి చివరి నిముషంలో పోటీకి దిగి గెలిచారు. ఆ తరువాత కూటమి ప్రభుత్వంలో ఆయన మంత్రిగా కూడా అయ్యారు. కీలకమైన వైద్య ఆరోగ్య శాఖలు ఆయనకు దక్కాయి. తనకు అప్పగించిన శాఖల విషయంలో ఆయన ఎంతో సమర్ధంగా పనిచేస్తూ వస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెప్పు కూడా పొందుతూ ముందుకు సాగుతున్నారు. ఇక సత్యకుమార్ యాదవ్ ఏపీకి చెందిన నేత అయినప్పటికీ ఆయన ఏపీ కంటే జాతీయ స్థాయి లోనే ఎక్కువగా పనిచేశారు. ప్రత్యేకించి ఆయనకు కేంద్ర పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షాతో నేరుగానే సంబంధాలు ఉన్నాయి.

**ఎంపీగా దిగాల్సింది :**

అయితే సత్య కుమార్ యాదవ్ 2024 ఎన్నికల్లో ఎంపీగానే బరిలోకి దిగాల్సింది అన్న ప్రచారం సాగింది. అయితే పొత్తులలో సర్దుబాటు కుదరకపోవడంతో ఆయనను ఎలాగైనా ప్రత్యక్ష ఎన్నికల్లో దించాలని బీజేపీ ప్రత్యేకమైన ఫోకస్ పెట్టడం వల్లనే ధర్మవరం నుంచి ఆయన లాస్ట్ మినిట్ లో అభ్యర్థి అయ్యారు. ఇక ఆయన ఎన్నికల ప్రచారం కోసం ఏకంగా కేంద్ర మంత్రి అమిత్ షా వచ్చారు అంటేనే ఆయనంటే బీజేపీ పెద్దలకు ఉన్న అభిమానం సాన్నిహిత్యం అర్ధం అవుతాయని అంటారు. ఇక సత్యకుమార్ యాదవ్ కి జాతీయ స్థాయిలో ఎంతో పలుకుబడి కేంద్ర మంత్రులు నాయకులతో మంచి పరిచయాలు ఉన్నా ఏ రోజూ ఆయన తానూగా బయటకు చెప్పుకోలేదు. కానీ ఒక కేంద్ర మంత్రి మాత్రం సత్యకుమార్ గురించి జాతీయ స్థాయిలో ఆయన పలుకుబడి గురించి ఒక్క మాటలో చెప్పేశారు.

**మా బడా సాబ్ అంటూ :**

ఏపీలో రెండు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర వస్త్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ విశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడకు వచ్చిన బీజేపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని చూసి సత్యాజీ అంటూ ఎంతో అప్యాయంగా పలకరించారు. అంతే కాదు ఈయన మాకు బడా సాబ్ అంటూ అందరికీ పరిచయం చేశారు. ఈ సంఘటన విశాఖ విమానాశ్రయం వద్ద జరిగింది. కేంద్ర మంత్రి ఆ విధంగా సత్య కుమార్ యాదవ్ తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని పంచుకుంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించడమే కాదు ఆయన మాకు నాయకుడు అని చెప్పుకుని మురిసిపోవడం అక్కడ చూసిన వారికి అందరికీ ఆశ్చర్యంతో పాటు ఆసక్తిని కలిగించింది. గతంలో తాము ఇరువురు కలిసి పనిచేసిన సందర్భాలను కేంద్ర మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**ఎన్నికల కోసం :**

గతంలో యూపీ సహా కీలక రాష్ట్రాలలో ఎన్నికల కోసం సత్య కుమార్ యాదవ్ పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. బీజేపీకి అకుంఠితమైన సేవకుడిగా పార్టీ బాధ్యతలు ఎక్కడ అప్పగిస్తే అక్కడకు వెళ్ళి పనిచేసి విజయాన్ని చేకూర్చిన ఘనత సత్య కుమార్ యాదవ్ కి దక్కుతుంది. యూపీ చీఫ్ మినిస్టర్ యోగి ఆదిత్య నాథ్ తో సహా ఎంతో మంది బీజేపీ ముఖ్యమంత్రుల వద్ద కూడా సత్య కుమార్ యాదవ్ కి మంచి పలుకుబడి ఉంది. అయితే ఆయన ఇపుడు ఏపీ మంత్రిగా రాష్ట్రానికే పరిమితం అయి తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఎంపీ అయి కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారు అన్న ప్రచారం కూడా ఉనిద్. ఇదిలా ఉంటే తన పట్ల ఆప్యాయత చూపించిన కేంద్ర మంత్రికి సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాదు దేశంలో మంజూరైన ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు గిరిరాజ్ సింగ్ కి సత్య కుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ మంత్రి రిటైర్మెంట్ కి రెడీ...కొడుక్కి మాత్రం ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో సీనియర్ల శకం దాదాపుగా ముగిసినట్లే అని అంటున్నారు. ఇంకా ఉత్సాహంగా పార్టీ కోసం పనిచేయాలీ అనుకుంటే వారి సలహా సూచనలు తీసుకుంటారు కానీ కీలకమైన పదవులలో మాత్రం చాన్స్ ఉండదని చెప్పకనే చెప్పేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ లేదా ఎమ్మెల్యే టికెట్ సీనియర్లకు దొరకడం దుర్లభమే అన్న మాట కూడా వినిపిస్తోంది. ఇప్పటికే టీడీపీ యువ నేత జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ టీడీపీని నవ శకం వైపుగా నడిపిస్తునారు. దాంతో కొత్త వారికి నాలుగు పదుల వయసు లోపు వారికి మాత్రమే అధికంగా అవకాశాలు అయితే పార్టీలో ఉన్నాయని చెబుతున్నారు తెలుగుదేశం పుట్టాక ఇంత పెద్ద ఎత్తున పరిణామ ప్రక్రియ కొత్త రూపు తీసుకోవడం అన్నది ఇదే ప్రథమం. దాంతో సీనియర్లు కూడా విషయం మొత్తం అర్ధం చేసుకుని తమదైన వ్యూహాలకు పదును పెడుతున్నారు.

**రిటైర్మెంట్ బెస్ట్ :**

ఒకనాడు తెలుగుదేశంలో ఒక వెలుగు వెలిగి ఏపీకి తొలి టీడీపీ ప్రెసిడెంట్ గా పనిచేసిన వారు కిమిడి కళా వెంకట్రావు. ఆయన 1983 నుంచి తన రాజకీయాలను కొనసాగిస్తూ వస్తున్నారు. అన్న ఎన్టీఆర్ నుంచి నేరుగా టికెట్ సాధించి ఎమ్మెల్యేగా గెలిచి అదే ఎన్టీఆర్ కేబినెట్ లో పలు కీలక మంత్రిత్వ శాఖలతో పాటు ఏకంగా హోం శాఖ కూడా చేపట్టిన ఘనత కిమిడి కళా వెంకట్రావుకు దక్కుతుంది. ఇక ఆయన రాజ్యసభకు కూడా వెళ్ళి ఆరేళ్ళ పాటు ఆ పదవిలో ఉన్నారు. గతంలో ఉణుకూరు నుంచి అనేక సార్లు ఎమెల్యేగా గెలిచిన ఆయన 2009లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజనలో ఎచ్చెర్లకు మారారు. అక్కడ 2014లో గెలిచి చంద్రబాబు కేబినెట్ లో విద్యుత్ శాఖను నిర్వహించారు.

**చివరి నిముషంలో సీటు :**

ఇక జగన్ ప్రభంజనంలో 2019 ఎన్నికల్లో ఓటమి పాలు అయిన కళా వెంకట్రావు అయిదేళ్ళ పాటు ఎచ్చెర్లలోనే గట్టిగా పనిచేసి విజయ ఢంకా మోగించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే పొత్తులలో భాగంగా ఆ సీటు బీజేపీకి వెళ్ళిపోయింది. ఈశ్వరరావు ఎమ్మెల్యే అయ్యారు. కళా వెంకటరావుని చీపురుపల్లికి బదిలీ చేశారు. అలా చివరి నిముషంలో వచ్చినా అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ మీద భారీ మెజారిటీతో కళా గెలిచి వచ్చారు. కళాకు మంత్రి వర్గంలో స్థానం ఖాయమని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేశారు. అయితే కళాకు కాకుండా కొత్తగా తొలిసారి ఎమ్మెల్యే అయిన గజపతినగరం నేత కొండపల్లి శ్రీనివాస్ కి మంత్రి యోగం పట్టింది. దాంతో కళా వర్గం డీలా పడింది. ఇక తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి మీద కూడా కళా ఆశలు పెట్టుకున్నారని అంటున్నారు. మరి ఆ ఆశ ఏ మేరకు నెరవేరుతుందో తెలియదు. మంత్రి అయితే లేదని కళా వర్గం డిసైడ్ అయినట్లుగా చెబుతున్నారు.

**ఎచ్చెర్ల మీదనే ఫోకస్ :**

ఇదిలా ఉంటే చీపురుపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా కూడా కళా ఎచ్చెర్ల మీదనే ఫోకస్ పెట్టారని అంటున్నారు. పైగా చీపురుపల్లిలో కళా తమ్ముడి కుమారుడు కిమిడి నాగార్జున పోటీలో ఉన్నారు. ఆయన 2019లో అక్కడ నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 2029లో ఆయనకు టికెట్ ఖాయమని అంటున్నారు. ఆయన ప్రస్తుతం డీసీసీబీ చైర్మన్ తో పాటు విజయనగరం జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ గా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో తన కుమారుడు కిమిడి రాం మల్లిక్ కి ఎచ్చెర్ల టికెట్ కేటాయించాలని కళా టీడీపీ పెద్దలను కోరుతున్నారని అంటున్నారు. ఆ టికెట్ ఇస్తేనే పోటీ చేస్తారని కూడా చెబుతున్నారు. వేరే చోటకు ఈసారి కళా కుటుంబం వెళ్లేది లేదని కూడా అంటున్నారు. మొత్తానికి మూడేళ్ళ ముందే కళా తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వ్యూహ రచన చేస్తున్నారు. అంతే కాదు తాను ఇక మీదట ఎన్నికల్లో పోటీ చేసేది లేదని కూడా ఆయన అనుచరులతో చెబుతున్నారని ప్రచారం అయితే సాగుతోంది. మొత్తానికి ఈ సీనియర్ ఆశలు ఏ మేరకు నెరవేరుతాయన్నది చూడాల్సి ఉంది.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ టూ విశాఖ- బస్సులే బస్సులు !

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ నుంచి ఎయిర్ పోర్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్ళిపోతుంది. కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉంది. ఇక మీదట ఎయిర్ ట్రావెలర్స్ అంతా భోగాపురం వెళ్ళి అక్కడ నుంచి మాత్రమే డొమెస్టిక్ ఫ్లైట్ల నుంచి అన్ని రకాల ఫ్లైట్లు ఎక్కాల్సి ఉంటుంది. అయితే విశాఖకు అరవై కిలోమీటర్ల పైగా దూరం ఉన్న భోగాపురం విమానాశ్రయానికి చేరుకునే దారేదీ అని విమర్శలు ఇప్పటిదాకా వినిపించాయి. భోగాపురం నుంచి విశాఖకు ఎనిమిది లైన్ల రోడ్లు వేస్తున్నారు. అలాగే అనకాపల్లి రూట్లో సెమీ రింగ్ రోడ్డుని డెవలప్ చేస్తున్నారు. ఇక జూలైలో ఎయిర్ పోర్టు ఆపరేషన్స్ స్టార్ట్ అయ్యేనాటికి బస్సులను కూడా పెద్ద ఎత్తున అక్కడికి చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ విధంగా రవాణా సమస్య లేకుండా పూర్తి జాగ్రత్తలను కూటమి ప్రభుత్వం తీసుకుంటోంది.

**ఎయిర్ పోర్టు నుంచి 40 ప్రత్యేక బస్సులు :**

ఇక భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖపట్నానికి ఏకంగా 40 ప్రత్యేక బస్సులు రాకపోకలు సాగించేలా చర్యలు చేపడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 40 ప్రత్యేక బస్సులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇవి ఈవీ బస్సులుగా ఉండబోతున్నాయి. దాంతో వేగంతో పాటు పర్యావరణ సమస్యలు లేకుండా సకాలంలో ప్రయాణీకులను అక్కడకి చేర్చి తిరిగి తీసుకుని రావడానికి ఉపయోగపడుతుందని అంటున్నారు.

**మొత్తం ఏడువందల దాకా :**

ఏపీలో ఆర్టీసీలో ఇపుడు సరికొత్త విప్లవం రాబోతోంది. ఏకంగా బస్సుల ఆధునీకరణ కోసం కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. ఈ క్రమంలో ఏడు వందల దాకా తొలి దశలో ఈవీ బస్సుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తొలి దశలో వచ్చే ఈ 700 ఈవీ బస్సులు రెండు నెలల్లో అందుబాటులోకి రానున్నాయని కూటమి ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. జూలై నెలలో ఆరు డిపోలలో ఈవీ బస్సుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం కానున్నాయని తెలిపారు.

**తిరుపతి కోసం సైతం :**

అదే విధంగా ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న ప్రఖ్యాత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుపతి కోసం ప్రత్యేకంగా 300 ఈవీ బస్సులను కూటమి ప్రభుత్వం కేటాయించింది. అలాగే మరో 500 ఈవీ బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మూడు వేలకు పైగా ఈవీ బస్సులను రంగంలోకి దించి రవాణా రంగాన్ని మొత్తం ప్రక్షాళన చేసే దిశగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని కీలకమైన అడుగులు వేస్తోంది అని అంటున్నారు.


**ప్రైవేటీకరణ లేదు :**

ఏపీలో ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన అన్నది ఏ కోశానా కూటమి ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి అధ్యక్షత జరిగిన సమావేశంలో స్పష్టం చేయడం విశేషం. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆర్టీసీ అవినాభావ అనుబంధమని కూడా కూటమి ప్రభుత్వం పేర్కొంటోంది. ఇక ఏపీలో పీపీపీ విధానంలో అన్ని ఆర్టీసీ డిపోల ఆధునీకరణ చేపట్టేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కూడా రవాణా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు.

**ఆర్టీసీకి కొత్త రూపు :**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే నైట్ ఔట్ అలవెన్స్ సహా ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించినట్లు మంత్రి గుర్తుచేశారు. త్వరలో అందుబాటులోకి రానున్న కొత్త ఈవీ బస్సులతో ఏపీఎస్ఆర్టీసీకి మరింత కొత్త రూపు సంతరించుకుంటుందని మంత్రి చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఆర్టీసీని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుని కొనసాగుతోందని ఆయన చెప్పడం గమనార్హం.

# తల్లికి వందనంపై కీలక అప్ డేట్... పథకం పొందాలంటే ఇలా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని వచ్చే నెలలో అమలు చేయాలని నిర్ణయించింది. తల్లికి వందనం నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. ప్రతి ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఇందుకు ముహూర్తాన్ని కూడా ఫిక్స్ చేశారు. జూన్ 19 వ తేదీన నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. 2026-27 విద్యా సంవత్సరానికి జూన్ 19 వ తేదీ మెగా పీటీఎం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. తల్లికి వందనం కింద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఉపయోగపడుతుందన్నది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**విద్యార్థికి పదిహేను వేలు...**

తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయల నిధులను ప్రతి విద్యార్థికిజమ చేస్తారు. ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులున్నప్పటికీ అందరికీ తలో పదిహేను వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాదితల్లికి వందనం నిధులను జమ చేశారు. ఈ ఏడాది బడ్జెట్ లోనూ తల్లికి వందనం కింద ప్రత్యేకంగా నిధులను కేటాయించిన ప్రభుత్వం వాటిని జమ చేయడానికి సిద్ధమవుతుంది. అయితే కొత్తగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులు తల్లికి వందనం నిధులు పొందడంపై ప్రభుత్వం ఈ క్లారిటీ ఇచ్చింది.

**డేటా వెరిఫికేషన్ అంటే...**

తల్లి వందనం పథకం కింద అర్హులైన విద్యార్థుల మరియు వారి తల్లుల వివరాలను సచివాలయ హౌసోల్డ్ డేటాబేస్ తో సరిపోల్చే డేటా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ డేటా వెరిఫికేషన్ ను గ్రామ/వార్డు సచివాలయంలోని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ ఈ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.ఈ వెరిఫికేషన్ మాడ్యూల్ నవశకం లబ్దిదారుల మేనేజ్ మెంట్ పోర్టల్ లో అందుబాటులో ఉంటుంది.

**తల్లి వివరాలు డేటాబేస్ లో లేకుంటే...**

తల్లి అందుబాటులో ఉంటే ఆమెను హౌసోల్డ్ డేటాబేస్ లో చేర్చాలి. లేనిపక్షంలో తండ్రి లేదా గార్డియన్ వివరాలను నమోదు చేయాలి. విద్యార్థి మరియు తల్లి వేర్వేరు కుటుంబాలలో ఉంటే ఎలా సరిచేసుకోవాలో కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. మైగ్రేషన్ ఆప్షన్ ఉపయోగించి వారిద్దరినీ ఒకే హౌస్ హోల్డ్ కిందకు తీసుకురావాలి.ఒకే తల్లికి నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి పిల్లలందరూ ఆ తల్లికే జన్మించారా లేదా అనేది వెరిఫై చేసి, సరైన రిమార్కులు నమోదు చేయాలి.విద్యార్థి మరియు తల్లికి ఒకే ఐడీ నంబర్ ఉంటే సదరు ఐడీ నంబర్ ను సరైన వ్యక్తికి ట్యాగ్ చేసి, రెండో వ్యక్తి యొక్క అసలైన ఐడీ వివరాలను సేకరించి అప్ డేట్ చేయాలి.ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఇది వర్తిస్తుంది.

**డేటా వెరిఫికేషన్ తప్పయితే...**

డేటా వెరిఫికేషన్ సకాలంలో మరియు ఖచ్చితంగా పూర్తి చేయకపోతే అర్హులైన విద్యార్థులకు తల్లికి వందనం పథకం నిధులు నిలిచిపోయే అవకాశం ఉంది. సచివాలయ ఉద్యోగులు ఈ ఐదు రకాల సమస్యలను పరిష్కరించి వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాతే తుది అర్హుల జాబితా విడుదలవుతుంది.

# తల్లికి వందనంపై కీలక అప్ డేట్... పథకం పొందాలంటే ఇలా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని వచ్చే నెలలో అమలు చేయాలని నిర్ణయించింది. తల్లికి వందనం నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. ప్రతి ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఇందుకు ముహూర్తాన్ని కూడా ఫిక్స్ చేశారు. జూన్ 19 వ తేదీన నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. 2026-27 విద్యా సంవత్సరానికి జూన్ 19 వ తేదీ మెగా పీటీఎం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. తల్లికి వందనం కింద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఉపయోగపడుతుందన్నది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**విద్యార్థికి పదిహేను వేలు...**

తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయల నిధులను ప్రతి విద్యార్థికిజమ చేస్తారు. ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులున్నప్పటికీ అందరికీ తలో పదిహేను వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాదితల్లికి వందనం నిధులను జమ చేశారు. ఈ ఏడాది బడ్జెట్ లోనూ తల్లికి వందనం కింద ప్రత్యేకంగా నిధులను కేటాయించిన ప్రభుత్వం వాటిని జమ చేయడానికి సిద్ధమవుతుంది. అయితే కొత్తగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులు తల్లికి వందనం నిధులు పొందడంపై ప్రభుత్వం ఈ క్లారిటీ ఇచ్చింది.

**డేటా వెరిఫికేషన్ అంటే...**

తల్లి వందనం పథకం కింద అర్హులైన విద్యార్థుల మరియు వారి తల్లుల వివరాలను సచివాలయ హౌసోల్డ్ డేటాబేస్ తో సరిపోల్చే డేటా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ డేటా వెరిఫికేషన్ ను గ్రామ/వార్డు సచివాలయంలోని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ ఈ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.ఈ వెరిఫికేషన్ మాడ్యూల్ నవశకం లబ్దిదారుల మేనేజ్ మెంట్ పోర్టల్ లో అందుబాటులో ఉంటుంది.

**తల్లి వివరాలు డేటాబేస్ లో లేకుంటే...**

తల్లి అందుబాటులో ఉంటే ఆమెను హౌసోల్డ్ డేటాబేస్ లో చేర్చాలి. లేనిపక్షంలో తండ్రి లేదా గార్డియన్ వివరాలను నమోదు చేయాలి. విద్యార్థి మరియు తల్లి వేర్వేరు కుటుంబాలలో ఉంటే ఎలా సరిచేసుకోవాలో కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. మైగ్రేషన్ ఆప్షన్ ఉపయోగించి వారిద్దరినీ ఒకే హౌస్ హోల్డ్ కిందకు తీసుకురావాలి.ఒకే తల్లికి నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి పిల్లలందరూ ఆ తల్లికే జన్మించారా లేదా అనేది వెరిఫై చేసి, సరైన రిమార్కులు నమోదు చేయాలి.విద్యార్థి మరియు తల్లికి ఒకే ఐడీ నంబర్ ఉంటే సదరు ఐడీ నంబర్ ను సరైన వ్యక్తికి ట్యాగ్ చేసి, రెండో వ్యక్తి యొక్క అసలైన ఐడీ వివరాలను సేకరించి అప్ డేట్ చేయాలి.ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఇది వర్తిస్తుంది.

**డేటా వెరిఫికేషన్ తప్పయితే...**

డేటా వెరిఫికేషన్ సకాలంలో మరియు ఖచ్చితంగా పూర్తి చేయకపోతే అర్హులైన విద్యార్థులకు తల్లికి వందనం పథకం నిధులు నిలిచిపోయే అవకాశం ఉంది. సచివాలయ ఉద్యోగులు ఈ ఐదు రకాల సమస్యలను పరిష్కరించి వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాతే తుది అర్హుల జాబితా విడుదలవుతుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# మోడీ మాట అంత పవర్ ఫుల్లా? బంగారం డిమాండ్ అంత తగ్గిందా?




దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఛరిష్మా ఏ మాత్రం తగ్గలేదన్న విషయం మరోసారి నిరూపితమైంది. ఆయన చెప్పే మాటలకు.. ఇచ్చే సందేహాలకు మాత్రమే కాదు.. ఏదైనా అంశంపై పిలుపు ఇస్తే.. దేశ ప్రజలు ఆ మాటల్ని ఎంత సీరియస్ గా తీసుకుంటున్నారన్న దానికి నిదర్శనంగా బంగారం కొనుగోళ్ల మీద తగ్గిన ఆసక్తిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. విలువైన విదేశీ మారకద్రవ్యం బంగారం కొనుగోలు కారణంగా దేశాన్ని దాటేస్తుందని.. దానికి చెక్ చెప్పేందుకు పసిడి మీద మోజును తగ్గించుకోవాలని.. ఏడాది పాటు బంగారు ఆభరణాల కొనుగోలు తగ్గించాలని ఇటీవల ఆయన పేర్కొనటం తెలిసిందే.

వ్యక్తుల ఇష్టాఇష్టాలకు సంబంధించి దేశ ప్రధాని హోదాలో ఆయన ఇచ్చిన పిలుపు ఏ మేర పని చేస్తుందన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అదే సమయంలో ఇటీవల కాలంలో మోడీ ఇమేజ్ తగ్గిందన్న ప్రచారం సోషల్ మీడియాలో భారీగా సాగుతున్న నేపథ్యంలో.. ఈ పిలుపు ఆయన ఇమేజ్ ను దెబ్బ తీస్తుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయితే.. అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొనటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. బంగారాన్ని కొనటం తగ్గించాలన్న ప్రధాని మోడీ మాటకు దేశ ప్రజలు తూచా తప్పకుండా ఫాలో అవుతున్న విషయం వెల్లడైంది.

దేశంలో బంగారం డిమాండ్ భారీగా తగ్గినట్లుగా వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పసిడి వినియోగాన్ని తగ్గించాలన్న ప్రధాని మాటతో పాటు.. అందుకు తగ్గట్లే పసిడి మీద ఉన్న దిగుమతి సుంకాన్ని ఆరు శాతం నుంచి 15 శాతానికి పెంచిన వైనం కూడా వ్యాపారం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నట్లుగా చెబుతున్నారు. గత ఏడాది మే నెలలో 25 టన్నుల మేర బంగారం డిమాండ్ ఉంటే.. ఈ నెల 13న సుంకాలు పెరించిన తర్వాత పదిహేను రోజుల్లో 7.5 టన్నులకు పడిపోయినట్లుగా వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ఇండియన్ బులియన్.. జ్యూయలరీ అసోసియేషన్ కార్యదర్శి సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. బంగారం కొనుగోలు చేసే వారి సంఖ్య భారీగా తగ్గిందని పేర్కొన్న ఆయన మరిన్ని అంశాల్ని చెప్పారు. దిగుమతి సుంకంతో పాటు జీఎస్టీ కూడా పెరిగిందన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. మొత్తం అన్ని రకాల పన్నులు 9.18 శాతం నుంచి 18.45 శాతానికి పెరిగినట్లుగా పేర్కొన్నారు. దీంతో బంగారాన్ని కొనుగోలు చేసే విషయంలో ప్రజలు ఆసక్తి చూపటం లేదన్నారు. ప్రధాని మోడీ బంగారం కొనుగోలు అంశంపై ఇచ్చిన పిలుపు ప్రజల మీద ప్రభావం చూపిందని.. అమ్మకాలు భారీగా తగ్గాయన్న విషయాన్ని వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దేశ హితం కోసం ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపునకు ప్రజలు సైతం అదే తీరులో స్పందించటం ఆసక్తికరంగా మారింది.

# 20 ఏళ్ల తర్వాత ఉద్యోగం.. జాయిన్ అయ్యేలోపే రిటైర్!



మన ప్రభుత్వ కార్యాలయాల వేగం గురించి ప్రత్యేకంగా చెప్పాలా? "నత్తనడక" అనే పదం కూడా సిగ్గుపడేలా పని చేయడం మన సిస్టమ్ స్పెషాలిటీ. తాజాగా కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పీఎస్.సీ) ఈ విషయాన్ని మరోసారి నిరూపించి ప్రపంచ రికార్డులకెక్కే ఘనత సాధించింది. పరీక్ష రాసిన అభ్యర్థికి కేవలం అంటే కేవలం 20 ఏళ్ల తర్వాత ఉద్యోగ నియామక ఉత్తర్వు పంపించి పరిపాలనా చరిత్రలోనే ఒక సరికొత్త 'మైలురాయి'ని క్రియేట్ చేసింది. మలప్పురానికి చెందిన అబ్దుల్ మజీద్ కథ వింటే నవ్వాలో, ఏడవాలో అర్థం కానంత విచిత్రంగా ఉంటుంది.

**ఆశ చచ్చాక... లెటర్ వచ్చింది!**

ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్తే... 2005వ సంవత్సరంలో అబ్దుల్ మజీద్ గారు ఎంతో ఉత్సాహంతో 'అరబిక్ టీచర్' పోస్టుకు పరీక్ష రాశారు. అప్పట్లో ఉద్యోగం వస్తుందనే ఆశతో రోజూ పోస్టుమ్యాన్ కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూశారు. కొన్నేళ్లు గడిచాయి... ఆశ వదిలేశారు. మరికొన్నేళ్లకు పిల్లలు పెద్దవారై చదువులు పూర్తి చేసుకున్నారు. ఇంకొన్ని ఏళ్లకు వారికి పెళ్లిళ్లు కూడా అయిపోయి, మజీద్ గారు తాత కూడా అయిపోయారు! కట్ చేస్తే... ఈ నెల 27న ఆయన తన 60వ పుట్టినరోజు జరుపుకున్నారు. అంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయనకు 'రిటైర్మెంట్' వయసు వచ్చేసింది. సరిగ్గా అదే రోజు... పీఎస్.సీ నుంచి ఒక అద్భుతమైన నియామక ఉత్తర్వు ఆయన ఇంటి తలుపు తట్టింది! "ఉత్తర్వు అందిన మూడు నెలల్లోగా విధుల్లో చేరాలి" అని అధికారులు అందులో ఆదేశించారు. దీనిపై మజీద్ గారు స్పందిస్తూ... "సరే జాయిన్ అవుతాను, కానీ జాయినింగ్ రోజే ఫేర్‌వెల్ వీడ్కోలు పార్టీ కూడా ఇస్తారా?" అని అమాయకంగా ప్రశ్నిస్తున్నారు.

**సోషల్ మీడియాలో సెటైర్ల వర్షం**

ఈ విచిత్రమైన ఘటనపై నెటిజన్లు సోషల్ మీడియాలో మీమ్స్, కామెంట్లతో రెచ్చిపోతున్నారు. "ఇది ఉద్యోగ నియామకం కాదు బ్రదర్... ప్రభుత్వం ఇచ్చిన రిటైర్మెంట్ గిఫ్ట్!" అని ఒకరు, "మరో 20 ఏళ్లు ఆలస్యమై ఉంటే... నేరుగా స్వర్గంలో డ్యూటీకి రిపోర్ట్ చేయమని లెటర్ పంపించేవారేమో!" అని ఇంకొకరు కౌంటర్లు వేస్తున్నారు. మరోవైపు పాపం మజీద్ గారు మాత్రం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. "సామీ.. 20 ఏళ్లు ఓపిగ్గా వేచి చూశాను. కనీసం ఒక ఏడాది అయినా బడికి వెళ్లి పిల్లలకు పాఠాలు చెప్పే అవకాశం ఇవ్వండి" అంటూ విద్యాశాఖ మంత్రికి వినతిపత్రం పంపారు.

**భవిష్యత్తు ప్రణాళికలు అద్భుతం!**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... కేరళ ప్రభుత్వ శాఖలు ఈ విజయంతో ఆగిపోవాలని అనుకోవడం లేదు. ఈ అద్భుతమైన స్పీడ్‌ను భవిష్యత్తులోనూ కొనసాగించాలని చూస్తున్నాయట.


ఈ వినూత్న విద్యా విధానంపై అధికారులు తీవ్రంగా అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా "నిదానమే ప్రధానం... ఆలస్యమే అమృతం" అనే సామెతను మన ప్రభుత్వాలు ఇంత అక్షరాలా పాటిస్తాయని ఎవరు ఊహించి ఉంటారు చెప్పండి!

# 800 కోట్ల విలాసం.. అంబానీ అల్లుడికి ముంబై తీరంలో అద్భుత కానుక

ముంబైలోని అత్యంత ప్రైమ్ ఏరియాగా చెప్పుకునే -వర్లి- తీరంలో అరేబియా సముద్రపు అందాలకు ఎదురుగా గంభీరంగా నిలిచి ఉంటుంది -గులితా మహల్- భవంతి. ప్రపంచంలోనే అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ కుమార్తె ఈషా అంబానీ- పిరమాల్ గ్రూప్ వారసుడు ఆనంద్ పిరమాల్‌లకు చెందిన ఈ నివాసం భారతదేశంలోనే అత్యంత ఖరీదైన, విలాసవంతమైన ఇళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. దాదాపు 818 కోట్ల (100 మిలియన్ డాలర్లు) విలువైన ఈ ఐదు అంతస్తుల అల్ట్రా-లగ్జరీ బంగళా సముద్రపు అలలు ఆకాశాన్ని తాకే అద్భుతమైన ప్రదేశంలో వాస్తుకళా నైపుణ్యానికి ఒక నిదర్శనంగా నిలుస్తోంది.

ఈ అద్భుతమైన భవనానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉంది. 2018 డిసెంబర్‌లో ఈషా అంబానీ- ఆనంద్ పిరమాల్‌ల వివాహం జరిగినప్పుడు.. ఆనంద్ తల్లిదండ్రులైన స్వాతి- అజయ్ పిరమాల్ నూతన దంపతులకు -గులితా-ను ఒక పెళ్లి కానుకగా బహుకరించారు. అంతకుముందు 2012లో హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ నుండి ఈ 50,000 చదరపు అడుగుల స్థలాన్ని పిరమాల్ కుటుంబం వేలంలో దాదాపు 450కోట్లు చెల్లించి కొనుగోలు చేసింది. లండన్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్చరల్ సంస్థ -ఎకర్స్లీ ఓ కల్లాఘన్- ఈ భవనాన్ని అత్యాధునిక శైలిలో అద్భుతంగా డిజైన్ చేసింది.

ఈ భవనం ప్రధాన ఆకర్షణ దీని -డైమండ్ థీమ్- (వజ్రాల నమూనా). భవనం వెలుపలి భాగం మొత్తం త్రిమితీయ (3డి) మోడలింగ్ సాంకేతికతతో స్టీల్ - గ్లాస్ అల్లికతో చక్కగా నిర్మించారు. ఇది ఒక కట్ చేసిన వజ్రం లాగా మెరుస్తూ సహజమైన వెలుతురును లోపలికి రప్పిస్తుంది. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ 3డి టూల్స్‌తో రూపొందించిన 11 మీటర్ల ఎత్తున్న మూడు ప్రత్యేకమైన గ్లాస్ స్టీల్ -పామ్ ట్రీ- స్ట్రక్చర్లు ఈ ప్యాలెస్ ముఖద్వారానికి మరింత రాజసపు ఔన్నత్యాన్ని



ఆపాదించాయి.

-గులితా- ప్యాలెస్ లోపలి భాగాలను కూడా కళ్లు చెదిరే రీతిలో డిజైన్ చేసారు. విశాలమైన ఎంట్రన్స్ లాబీ, డబుల్ - ట్రిపుల్ హైట్ కలిగిన మల్టీపర్పస్ రూములు, సర్క్యులర్ స్టడీ రూములు.. పెద్ద డైనింగ్ హాళ్లు ఇందులో ఉన్నాయి. ఈ ఇల్లు ఐదు అంతస్తులతో పాటు మూడు అండర్‌గ్రౌండ్ బేస్‌మెంట్ లెవెల్స్ కలిగి ఉంది. మొదటి బేస్‌మెంట్‌లో సుందరమైన లాన్ ... ఓపెన్ ఎయిర్ వాటర్ బాడీ ఉండగా.... రెండో బేస్‌మెంట్‌లో ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్, హోమ్ థియేటర్, స్పా, జిమ్ వంటి వసతులు ఉన్నాయి. మూడో బేస్‌మెంట్ ని దాదాపు 20 లగ్జరీ కార్లను పార్కింగ్ చేయడానికి సౌకర్యంగా నిర్మించారు.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన 27 అంతస్తుల -యాంటిలియా- భవనంలో పుట్టి పెరిగిన ఈషా అంబానీ వివాహానంతరం తన భర్త, పిల్లలతో కలిసి ఈ -గులితా మహల్-ను తన సొంత ప్రపంచంగా మార్చుకున్నారు. ముంబై నగర స్కైలైన్‌లో ఒక సరికొత్త ల్యాండ్‌మార్క్‌గా నిలిచిన ఈ భవనం, కేవలం సిరిసంపదలకే పరిమితం కాకుండా మోడ్రన్ టెక్ వసతులతో అదే సమయంలో ప్రకృతి అందాల కలయికతో పారిశ్రామిక దిగ్గజాల జీవనశైలి వైభవానికి ఒక ప్రతీకగా నిలుస్తోంది.

# PSG గెలుపు సంబరాలు హింసగా మారాయా?

గెలుపు తెచ్చిన కిక్.. పారిస్ వీధుల్లో పెను విధ్వంసానికి దారితీసింది! యునైటెడ్ ఈఫా ఛాంపియన్స్ లీగ్ ఫైనల్‌లో పిఎస్‌జి జట్టు ఘన విజయం సాధించడంతో మొదలైన సంబరాలు క్షణాల్లో రణరంగంగా మారాయి. అర్ధరాత్రి వేలాది మంది అభిమానుల అదుపు తప్పిన భావోద్వేగాలు, పోలీసులతో ఘర్షణలు, పోలీస్ గ్యాస్ ప్రయోగాలతో ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరం ఒక్కసారిగా వణికిపోయింది. ఆ వివరాలు ఇలా వున్నాయి..

**ఉత్కంఠ పోరు.. పిఎస్‌జి ఘన విజయం:**

ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఖజుఖీూ ఛాంపియన్స్ లీగ్ ఫైనల్ మ్యాచ్ పారిస్‌లో అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. ఇక పిఎస్‌జి మరియు ఆర్సెనల్ జట్ల మధ్య జరిగిన ఈ హోరాహోరీ పోరులో.. చివరికి పెనాల్టీ షూటౌట్‌లో ఆర్సెనల్‌పై పిఎస్‌జి జట్టు అద్భుత విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక ఈ గెలుపుతో పిఎస్‌జి మద్దతుదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

**వీధుల్లోకి వేలాది మంది.. హోరెత్తిన పారిస్:**

మ్యాచ్ ముగిసిన వెంటనే పారిస్ నగరం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చేసింది. తమ అభిమాన జట్టు గెలిచిన ఆనందంలో వేలాది మంది ఫ్యాన్స్ రాజధాని వీధుల్లో రాలీలు తీశారు. ప్రసిద్ధ 'ఆర్క్ డి ట్రయంఫ్' సమీపంలో వందలాది మంది బాణసంచా కాలుస్తూ, కార్ల హారన్లు మోగిస్తూ సందడి చేశారు. ఇక 'చాంప్స్-ఎలిసీస్' పరిసర ప్రాంతాల్లో అయితే దాదాపు 20,000 మందికి పైగా జనం గుమిగూడటంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది.

**మ్యాచ్‌కు ముందే మొదలైన సెగ:**

అయితే, ఈ గొడవలు కేవలం మ్యాచ్ అయిపోయాకే జరగలేదు. మ్యాచ్ ప్రారంభానికి ముందే పారిస్‌లో వాతావరణం వేడెక్కింది. ఇక పిఎస్‌జి హోమ్ గ్రౌండ్ అయిన 'పార్క్ డెస్ ప్రిన్సెస్' స్టేడియం వెలుపల మ్యాచ్‌ను వీక్షించడానికి పెద్ద పెద్ద జెయింట్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అక్కడ మ్యాచ్



చూడటానికి వచ్చిన మద్దతుదారులకు, భద్రతను పర్యవేక్షిస్తున్న పోలీసులకు మధ్య ఆట ప్రారంభానికి ముందే చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

**అదుపు తప్పిన ఫ్యాన్స్.. పోలీసుల వైఫల్యం:**

విజయం తర్వాత భారీ ఎత్తున జనం వస్తారని ఊహించిన పోలీసులు ముందే భారీగా బలగాలను మోహరించారు. కానీ, మద్యం మత్తు, గెలిచిన ఊపులో అభిమానుల భావోద్వేగాలు హద్దులు దాటాయి. ఇక అల్లరి మూకలు రోడ్లపై రచ్చ చేయడం మొదలుపెట్టడంతో పోలీసులు వారిని అదుపు చేయలేకపోయారు. శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

**కన్నీటి వాయువు ప్రయోగం.. 400 మంది అరెస్ట్:**

సంబరాలు కాస్తా హింసాత్మకంగా మారడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులకు, ఫ్యాన్స్‌కు మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఇక గుంపులను చెదరగొట్టడానికి, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించాల్సి వచ్చింది. ఈ ఘర్షణల్లో కొందరు పోలీసు అధికారులు కూడా గాయపడ్డారు. ఇక గొడవలకు కారణమైన 400మందికి పైగా అభిమానులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

క్రీడలు అనేవి అభిమానులను అలరించడానికి, ఆనందాన్ని పంచడానికి మాత్రమే. కానీ, ఆ గెలుపు ఉత్సాహం హద్దులు దాటి, సమాజంలో హింసకు దారితీసినప్పుడు ఆట స్ఫూర్తికే నష్టం జరుగుతుంది. పారిస్ వేదికగా జరిగిన ఈ ఘటన.. నియంత్రణ లేని అభిమానం ఎంతటి వినాశనానికి దారితీస్తుందో మరోసారి నిరూపించింది.

# మేం అనుకున్నది కుదరకపోతే.. ట్రంప్ సంచలన కామెంట్స్




ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని.. ఇరు దేశాల మధ్య అణు ఒప్పందం త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఇచ్చిన ఒక అంతర్జాతీయ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు.

**ప్రధాన లక్ష్యం అదే.. ఇరాన్ కూడా అంగీకరించింది!**

ఇరాన్ ఎట్టిపరిస్థితుల్లోనూ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదన్నదే అమెరికా ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇరాన్ కూడా కొంతమేర సానుకూలంగా స్పందించిందని ఆయన పేర్కొన్నారు. "న్యూక్లియర్ వెపన్లు ఇరాన్ వద్ద ఉండకూడదు. ఇదే మా ప్రధాన డిమాండ్. ఆ విషయాన్ని వారు కూడా అర్థం చేసుకున్నారు. ప్రస్తుతం చర్చలు సరైన దిశలోనే సాగుతున్నాయి." అని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

**తొందరపడితే అది 'మంచి డీల్' కాదన్న ట్రంప్**

ఒప్పందం త్వరగా కుదుర్చుకోవాలనే ఆతురత తమకు లేదని, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే అమెరికా అడుగులు వేస్తోందని ట్రంప్ వివరించారు. తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే అది సరైన డీల్ కాబోదని ఆయన అభిప్రాయపడ్డారు. కొంత ఆలస్యమైనప్పటికీ అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని, సరైన ఒప్పందం కుదిరితే అది అంతర్జాతీయ, ప్రాంతీయ శాంతి భద్రతలకు మేలు చేస్తుందని చెప్పారు. దేశ ప్రయోజనాలను కాపాడేలా, ప్రపంచ భద్రతకు భంగం కలగకుండా ఉండేలా ఈ ఒప్పందం ఉంటుందని స్పష్టం చేశారు.

**'ప్లాన్ బి' కూడా సిద్ధమే.. ట్రంప్ హెచ్చరిక**

చర్చలు ఒకవేళ విఫలమైతే ఊరుకునేది లేదని ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. "మేం అనుకున్న పద్ధతిలో ఒప్పందం కుదరకపోతే మరో దారిలో వెళ్తాం. అమెరికా భద్రత, మా మిత్రదేశాల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఆయన తేల్చి చెప్పారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మొత్తంగా ట్రంప్ వ్యాఖ్యలను పరిశీలిస్తే ఇరాన్‌తో ఒప్పందంపై అమెరికా ఆశావహంగా ఉన్నప్పటికీ తన వ్యూహాత్మక లక్ష్యాల విషయంలో మాత్రం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. రానున్న రోజుల్లో ఈ చర్చలు ఎలాంటి మలుపు తిరుగుతాయో, ప్రపంచ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది.

# ఉదయం లేవగానే కాఫీ తాగుతున్నారా ..? అసలు కాఫీ తాగడానికి బెస్ట్ టైం ఎప్పుడు?



చాలా మందికి పోదున్నే నిద్రలేవగానే ఒక కప్పు కాఫీ తాగడం అలవాటు ఉంటుంది. కొందరైతే రాత్రి పడుకునే ముందే ఉదయాన్నే కాఫీ రెడీ ఉండేలా టైమర్ కూడా సెట్ చేసుకుంటారు. ఉదయం కాఫీ తాగడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, అసలు నిద్రలేచిన వెంటనే కాఫీ తాగడం మంచిదేనా..? లేదా కొంచెంసేపు ఆగి తాగాలా..? అనే దానిపై నిపుణుల మధ్య ఇప్పటికీ చర్చ నడుస్తోంది.

కొంతమంది నిపుణులు ఉదయం కొంచెం సమయం గడిచాక లేదా మధ్యాహ్న సమయంలో కాఫీ తాగడం మంచిదని అంటుంటే, మరికొందరు మాత్రం కాఫీ తాగడానికి కచ్చితంగా ఒక బెస్ట్ టైం అంటూ ఎం లేదని చెబుతున్నారు.

**ఉదయం పూట కాఫీ తాగడం**

సాధారణంగా ఒక కప్పు (8 ఔన్సులు) కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫీన్ ఉంటుంది. కెఫీన్ అనేది మన శరీరానికి ఉత్సాహాన్ని ఇచ్చే ఒక పదార్థం. అందుకే ఉదయాన్నే కాఫీ తాగినప్పుడు అది మనల్ని త్వరగా నిద్రమత్తు వదిలించి, చురుకుగా మార్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మన శరీరంలో 'కార్టిసాల్' అనే హార్మోన్ పరిమాణాన్ని పెంచడం ద్వారా ఇలా జరుగుతుంది.

**కాఫీకి, కార్టిసాల్ హార్మోన్‌కు ఉన్న సంబంధం ఏంటి?**

కార్టిసాల్‌ను 'స్ట్రెస్ హార్మోన్' అని కూడా అంటారు. ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు శరీరాన్ని అలర్ట్ చేయడానికి ఇది విడుదలవుతుంది. అలాగే, మనం నిద్రలేచినప్పుడు సహజంగానే మన శరీరం ఈ కార్టిసాల్‌ను విడుదల చేస్తుంది. దీనివల్ల మనం నిద్రమత్తు నుండి బయటపడి, చురుకుగా మారతాము. కార్టిసాల్ సమయాలు: సాధారణంగా ఉదయం 7 నుండి 8 గంటల మధ్య ఈ హార్మోన్ మన శరీరంలో ఎక్కువగా ఉంటుంది. ఆ తర్వాత రోజంతా క్రమంగా తగ్గుతూ రాత్రి వేళల్లో చాలా తక్కువ స్థాయికి చేరుకుంటుంది.

కార్టిసాల్ ఇప్పటికే ఎక్కువగా ఉన్న ఉదయం పూట మనం కాఫీ తాగితే, కెఫీన్ వల్ల కార్టిసాల్ స్థాయిలు ఇంకా పెరుగుతాయి. దీనివల్ల కొంతమందికి ఉత్సాహం రావచ్చు, కానీ మరికొందరికి ఆందోళన, చిరాకు లేదా కంగారు పెరగవచ్చు.

ఆరోగ్య సమస్యలు: ఒత్తిడి వల్ల లేదా ఎక్కువ కాఫీ తాగడం వల్ల శరీరంలో కార్టిసాల్ స్థాయిలు ఎప్పుడూ ఎక్కువగా ఉంటే... బరువు పెరగడం, షుగర్, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**రాత్రిపూట కాఫీ తాగడం**

నైట్ షిఫ్ట్ చేసేవారు తప్ప, మిగిలిన వారు రాత్రి వేళల్లో కాఫీ తాగకపోవడమే మంచిది. ఎందుకంటే, మనం తాగిన కాఫీలోని సగం కెఫీన్‌ను మన శరీరం బయటకు పంపడానికి కనీసం 2 నుండి 10 గంటల సమయం పడుతుంది.

అయితే, కొంతమందికి రాత్రి 10 గంటలకు స్ట్రాంగ్ కాఫీ తాగినా వెంటనే హాయిగా నిద్ర పడుతుంది. దీనికి కారణం వారిలో ఉండే ఊ1ూ2 అనే 'కాఫీ జన్యువు'. ఈ జన్యువు బలంగా ఉన్నవారి శరీరం కెఫీన్‌ను చాలా వేగంగా జీర్ణం చేసి బయటకు పంపేస్తుంది.

**కాఫీ తాగడానికి బెస్ట్ టైం ఏది?**

శాస్త్రీయంగా ఒక బెస్ట్ టైం అంటూ చెప్పలేకపోయినా, నిపుణుల ప్రకారం ఈ టైంలో కాఫీ తాగడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది:

ఉదయం 9:30 నుండి 11 గంటల మధ్య ఈ సమయంలో మన శరీరంలో సహజంగా ఉండే కార్టిసాల్ స్థాయిలు తగ్గడం మొదలవుతాయి. కాబట్టి ఈ టైమ్‌లో కాఫీ తాగితే కెఫీన్ వల్ల మనకు మంచి శక్తి, ఉత్సాహం లభిస్తాయి.

మధ్యాహ్నం 2 గంటల సమయంలో చాలా మందికి భోజనం చేశాక నీరసంగా లేదా బద్ధకంగా అనిపిస్తుంది. ఒక చిన్న కునుకు తీసే అవకాశం లేనప్పుడు, ఒక కప్పు కాఫీ తాగితే మిగిలిన రోజంతా చురుకుగా పని చేసుకోవచ్చు.

**రోజుకు ఎంత కాఫీ తాగవచ్చు?**

అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ నిబంధనల ప్రకారం సాధారణ పెద్దలు రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫీన్ తీసుకోకూడదు. గర్భిణీ స్త్రీలు అయితే 200 మిల్లీగ్రాముల కంటే తక్కువ తీసుకోవాలి. మనం తాగే కాఫీలోనే కాకుండా చాక్లెట్లు, టీ, కూల్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్‌లో కూడా కెఫీన్ ఉంటుంది. వీటన్నింటినీ కలిపి లెక్క వేసుకోవాలి.

సాధారణంగా ప్రజలు రోజుకు సగటున 135 మిల్లీగ్రాముల కెఫీన్ అంటే దాదాపు ఒకటిన్నర కప్పుల కాఫీ మాత్రమే తీసుకుంటారు. ఇది సురక్షితమైన పరిమితే. కాబట్టి మీ శరీర తత్వానికి ఏ సమయం సెట్ అవుతుందో చూసుకుని, ఆ సమయంలో కాఫీని ఆస్వాదించవచ్చు!

# Tools & Gadjets : కిటికి కర్టెన్ గూగుల్ వాయిస్ తో.. గ్యాస్ పోయ్యిను స్మార్ట్ ఫోన్ ఆపరేట్ చేయొచ్చు..!




ఇంట్లోని కిటికీల కర్టెన్స్‌ను పదే పదే చేత్తో తీయడం, మూయడం కాస్త విసుగుతో కూడుకున్న పని. అలాంటప్పుడు ఈ గాడ్జెట్ ఉంటే ఎలాంటి శ్రమ లేకుండా, ఉన్నచోటు నుంచే వాటిని ఆపరేట్ చేయొచ్చు. కెర్ అనే కంపెనీ తీసుకొచ్చిన ఈ గాడ్జెట్‌కి కర్టెన్‌ని అటాచ్? చేయాలి. ఆ తర్వాత దాన్ని రిమోట్ లేదా ఫోన్ ద్వారా కంట్రోల్ చేయొచ్చు. ఈ స్మార్ట్ మోటార్ అలెక్సా, గూగుల్ అసిస్టెంట్ ద్వారా ఇచ్చే వాయిస్ కమాండ్స్‌తో కూడా పనిచేస్తుంది. అందువల్ల ప్రపంచంలో ఎక్కడినుంచైనా ఆపరేట్ చేయొచ్చు.

**గూగుల్ వాయిస్ తో కిటికీ కర్టెన్లు**

వన్-టచ్ మాన్యువల్ కంట్రోల్ ఫీచర్ ఉండడం వల్ల పరదాలను చేత్తో తేలికగా లాగినా అది ఆటోమేటిక్‌గా ఓపెన్ లేదా క్లోజ్ అవుతుంది. ఇది పెద్ద పెద్ద శబ్దాలు కూడా చేయదు. సైలెంట్‌గా దాని పని అది చేసుకుంటుంది. కాంపాక్ట్, మెటల్, ప్లాస్టిక్ బిల్ట్ డిజైన్ ఇంటికి మాడ్రన్ లుక్‌ను ఇస్తుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేయడం కూడా చాలా ఈజీ. ప్రస్తుతం దీని ధర మార్కెట్? లో రూ.5 వేల899 లు.

**స్మార్ట్ ఫోన్ తో గ్యాస్ పొయ్యి**

స్మార్ట్ వాల్వ్ కొన్నిసార్లు ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఆఫ్ చేయడం మరిచిపోతుంటాం. అలాంటప్పుడు పైప్ నకు ఈ గాడ్జెట్‌ని బిగించుకుంటే సరిపోతుంది. దీని ద్వారా ఉన్నచోటు నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా గ్యాస్ లేదా వాటర్ పైపుల వాల్వ్‌లను సులభంగా కంట్రోల్ చేయొచ్చు. దీన్ని ఎక్స్‌ప్రెస్ అనే బ్రాండ్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఈ స్మార్ట్ వాల్వ్ కంట్రోలర్‌ను అలెక్సా, గూగుల్ అసిస్టెంట్ ద్వారా ఆపరేట్ చేయవచ్చు.

ఇందులో టైమర్ /షెడ్యూలింగ్ ఫీచర్ ఉంటుంది. దానివల్ల నిర్ణయించిన టైంకి వాల్వ్ ఆటోమేటిక్‌గా ఆన్ లేదా ఆఫ్ అయ్యేలా సెట్ చేసుకోవచ్చు. ఒకవేళ కరెంట్ పోతే దీని కింద ఉండే ఒక ప్రత్యేకమైన పుల్ రింగ్ (మాన్యువల్ క్లచ్) సాయంతో చేత్తోనే వాల్వ్‌ను తిప్పుకునే వెసులుబాటు ఉంది. ఇది 0.5 అంగుళం నుంచి 1.5 అంగుళాల వరకు వ్యాసం కలిగిన అన్ని రకాల గ్యాస్, వాటర్, లిక్విడ్ పైపుల వాల్వ్‌లకు పర్‌ఫెక్ట్‌గా సరిపోతుంది. దీన్ని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయడం వల్ల చాలా మన్నికగా ఉంటుంది. ప్యాకేజీలో వచ్చే అడాప్టర్‌తో దీనికి ఎలక్ట్రిక్ పవర్ సప్లై చేస్తే సరిపోతుంది. ప్రస్తుతం దీని ధర మార్కెట్? లో రూ.2 వేల499 లు.

**రిస్ట్ ఎక్సర్‌సైజర్**

రోజూ కంప్యూటర్ ముందు కూర్చుని టైప్ చేయడం వల్ల లేదా ఎక్కువ సేపు మొబైల్ వాడడం వల్ల చాలామందికి మణికట్టు, చేతులు నొప్పి పుడుతుంటాయి. అలాంటప్పుడు దీంతో ఎక్సర్‌సైజ్? చేస్తే సరిపోతుంది. దీన్ని గాడ్జెట్ డీల్స్ అనే బ్రాండ్ మార్కెట్లోకి తీసుకొచ్చింది.

ఇది చేతుల కండరాలను బలోపేతం చేయడమే కాకుండా ఒత్తిడిని తగ్గించడానికి ఎంతో సాయపడుతుంది.

ఈ గైరో బాల్ వేళ్లు, మణికట్టు, ముంజేయి, భుజాల కండరాల స్ట్రెంత్‌ని కూడా పెంచుతుంది. అథ్లెట్లు, మ్యుజీషియన్స్, గేమర్స్‌కు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో సెల్ఫ్-స్టార్టింగ్ మెకానిజమ్ ఉండటం వల్ల ఎలాంటి బ్యాటరీలు లేదా పవర్ కార్డ్స్ అవసరం లేదు. దీనిలోపల ఉండే రోటార్‌ను బాణం గుర్తు వైపు నెట్టి వదిలేస్తే ఆటోమేటిక్‌గా స్టార్ట్ అవుతుంది.

రోటార్ వేగంగా తిరగడం వల్ల చేయి కూడా తిరుగుతుంది. దాంతో ఎక్సర్‌సైజ్ అవుతుంది. వేగంగా తిరుగుతున్నప్పుడు చేతి నుంచి జారిపోకుండా ఉండేందుకు ఒక రిస్ట్ స్ట్రాప్ కూడా వస్తుంది. దీన్ని వాడుతున్నప్పుడు ఎల్‌ఈడీ లైట్లతో మెరుస్తూ చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రస్తుతం దీని ధర మార్కెట్? లో రూ389 లు.

# త్వరలో జియో ఐపీఓ! ఇండియాలోనే అతిపెద్ద పబ్లిక్ ఆఫర్




న్యూఢిల్లీ: రిలయన్స్ జియో ఐపీఓపై త్వరలో ఓ క్లారిటీ రానుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) చైర్మన్ ముకేశ్ అంబానీ కిందటేడాది ఏజీఎంలో ప్రకటించిన టైమ్‌లైన్ ప్రకారం, ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో జియో మార్కెట్‌లో లిస్ట్ కావాల్సి ఉంది.

ఆర్‌ఐఎల్ వార్షిక నివేదికలో దీనిని బలపరుస్తూ, వాటాదారుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే వ్యూహాత్మక మార్గాలను వెతుకుతున్నామని అంబానీ పేర్కొన్నారు. ప్రస్తుతం జియో ప్లాట్‌ఫారమ్స్ లిమిటెడ్ (జేపీఎల్) లో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అత్యధికంగా 66.43 శాతం వాటా ఉంది.

మిగిలిన వాటాలో 17.71 శాతం మెటా, గూగుల్ దగ్గర ఉంది. జియో వాల్యుయేషన్ దాదాపు 130 బిలియన్ డాలర్ల నుంచి 180 బిలియన్ డాలర్ల (రూ. 12.48 లక్షల కోట్ల నుంచి 17.28 లక్షల కోట్ల) రేంజ్‌లో ఉండొచ్చని అంచనా. కంపెనీ ఐపీఓ సైజ్ రూ.58 వేల కోట్లు ఉండొచ్చు. ఇది భారతదేశంలోనే ఇప్పటివరకు వచ్చిన అతిపెద్ద పబ్లిక్ ఆఫర్‌గా నిలవనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫైనాన్షియల్‌గా చూస్తే కూడా జియో అద్భుతమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జియో ప్లాట్‌ఫామ్స్ నికరలాభం 15 శాతం వృద్ధితో రూ.30,053 కోట్లకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.26,120 కోట్లుగా ఉంది.

# పీబీ ఫిన్‌టెక్‌లో ఫౌండర్ల వాటా అమ్మకం.. బ్లాక్ డీల్ విలువ రూ.665.38 కోట్లు




న్యూఢిల్లీ: డిజిటల్ ఇన్సూరెన్స్ ప్లాట్‌ఫామ్ పాలసీబజార్ పేరెంట్ కంపెనీ పీబీ ఫిన్‌టెక్ ఫౌండర్లు యాశిష్ దహియా, ఆలోక్ బన్సాల్ కంపెనీలో తమకున్న వాటాలో 0.82శాతాన్ని ఓపెన్ మార్కెట్‌లో విక్రయించారు. ఎన్‌ఎస్‌ఈలో శుక్రవారం జరిగిన ఈ బ్లాక్ డీల్ ద్వారా మొత్తం 38 లక్షల ఈక్విటీ షేర్లను సగటున రూ.1,751 ధరకు అమ్మారు.

దీని మొత్తం విలువ రూ.665.38 కోట్లుగా నమోదైంది. ఈ విక్రయం తర్వాత కంపెనీలో వీరి ఉమ్మడి వాటా 5.02 శాతం నుంచి 4.2 శాతానికి పడిపోయింది. ఈ షేర్లను గ్లోబల్ ఫైనాన్షియల్ సంస్థలు గోల్డ్‌మన్ శాక్స్, సొసైటీ జనరల్, మోర్గాన్ స్టాన్లీలతో పాటు జర్మనీకి చెందిన మెట్జర్ అసెట్ మేనేజ్‌మెంట్, వాసాచ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్, బీఎన్‌పీ పారిబాస్, హాంగ్‌కాంగ్‌కు చెందిన విరిడియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కొనుగోలు చేశాయి. దేశీయ సంస్థలలో టాటా మ్యూచువల్ ఫండ్, కోటక్ సెక్యూరిటీస్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌లు ఈ షేర్లను దక్కించుకున్నాయి. ఈ అమ్మకాల ఒత్తిడి కారణంగా శుక్రవారం ఎన్‌ఎస్‌ఈలో పీబీ ఫిన్‌టెక్ షేరు 3.85శాతం నష్టపోయి రూ.1,716 వద్ద ముగిసింది. కంపెనీ నికరలాభం ఈ ఏడాది మార్చి క్వార్టర్‌లో 54 శాతం వృద్ధి చెంది రూ.261 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే క్వార్టర్‌లో రూ.170 కోట్ల ప్రాఫిట్ సాధించింది. కాగా, కంపెనీ ఫౌండర్లు జూన్ 2025 లో రూ.920 కోట్లు, మే 2024 లో రూ.1,109 కోట్ల విలువైన వాటాలను విక్రయించారు.

# 10 నిమిషాలు పెరిగిన ఎఫ్ అండ్ ఓ టైమింగ్..

**ఆగస్టు 3 నుంచి అమల్లోకి కొత్త విధానాన్ని అమలు చేయడమే కారణం**




న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్‌లో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ ) ట్రేడింగ్ టైమ్ 10 నిమిషాలు పెరగనుంది. ట్రేడింగ్‌ను సాయంత్రం 3:40 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ఎన్‌ఎస్‌ఈ శుక్రవారం పేర్కొంది. మార్కెట్ ముగిసే సమయంలో ధరల గుర్తింపును (ప్రైస్ డిస్కవరీని) మరింత పారదర్శకంగా మార్చడానికి 'క్లోజింగ్ ఆక్షన్ సెషన్' (సీఏఎస్) విధానాన్ని ఎన్‌ఎస్‌ఈ తీసుకురాబోతోంది. ఈ క్లోజింగ్ ఆక్షన్ సెషన్ అనేది ట్రేడింగ్ ముగిసే సమయంలో ఉండే ఒక నిర్దిష్టమైన, స్వల్ప వ్యవధి సెషన్. ఇందులో ఇన్వెస్టర్లు సబ్మిట్ చేసే బై లేదా సెల్ ఆర్డర్ల ఆధారంగా సెక్యూరిటీకి చెందిన ఒక ముగింపు ధరను లెక్కిస్తారు. ఈ విధానంలో భాగంగానే ఎఫ్ అండ్ ఓ టైమింగ్ పెరగనుంది. ఈ ఏడాది ఆగస్టు 3 నుంచి ప్రీ ఓపెన్ సెషన్ ఉదయం 9 నుంచి 9.08 వరకు ఉంటుంది.

రిసాధారణ మార్కెట్ సెషన్ 9:15 నుంచి -- మధ్యాహ్నం 3:40 వరకు ఉంటుంది. ట్రేడ్ మాడిఫికేషన్ విండో 3:40 నుంచి -- 4:15 వరకు ఓపెన్‌లో ఉంటుంది. ఈ టైమ్‌లో పెండింగ్‌లో ఉన్న ఆర్డర్లను సవరించొచ్చు. కాగా, క్యాష్ మార్కెట్ టైమింగ్స్‌ను ఎన్‌ఎస్‌ఈ మార్చలేదు. సాధారణ ట్రేడింగ్ ఉదయం 9.15 నుంచి సాయంత్రం 3.30 వరకు కొనసాగుతుంది.

# ఎక్కడైనా ఇదే సీన్... రియల్ ఎస్టేట్ రంగానికి 'డబుల్ ట్రబుల్'!

ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. కరోనా మహమ్మారి తర్వాత అత్యల్ప వడ్డీ రేట్ల కారణంగా భారీగా పుంజుకున్న ఈ రంగం, ఇప్పుడు కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచడంతో గడ్డు కాలాన్ని చవిచూస్తోంది. ఒకవైపు ఇళ్ల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా అధిక స్థాయిలోనే కొనసాగుతుండగా, మరోవైపు పెరిగిన వడ్డీ రేట్లు రుణ గ్రహీతలపై పెనుభారం మోపుతున్నాయి.

ఈ 'జంట కష్టాలు' కొనుగోలుదారులను, ఆర్థిక వ్యవస్థలను ఏకకాలంలో ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం, వడ్డీ రేట్ల కోతపై ఆశలను నీరుగార్చడంతో ఈ ఒత్తిడి మరింత కాలం కొనసాగేలా కనిపిస్తోంది. 2008 ఆర్థిక సంక్షోభం తరహాలో, రియల్ ఎస్టేట్ రంగంలోని మాంద్యం విస్తృత ఆర్థిక సమస్యలకు దారితీస్తుందేమోనని విధానకర్తలు ఆందోళన చెందుతున్నారు.

అంతర్జాతీయంగా అనేక దేశాల్లో ఇళ్ల ధరలు తమ గరిష్ట స్థాయిల నుంచి కిందకు దిగాయి. అయినప్పటికీ, ఆదాయాలతో పోలిస్తే ధరలు ఇంకా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు, 2025 చివరి నాటి నివేదిక ప్రకారం, హాంగ్‌కాంగ్‌లో 60 చదరపు మీటర్ల అపార్ట్‌మెంట్ కొనడానికి సగటు వ్యక్తికి 14 ఏళ్ల ఆదాయం, లండన్‌లో 12 ఏళ్ల ఆదాయం అవసరం. దీంతో నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు కూడా సొంత ఇల్లు ఒక కలగానే మిగిలిపోతోంది. ఈ సంక్షోభం చైనాలో అత్యంత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ విధానాల కారణంగా అక్కడ అతిపెద్ద డెవలపర్లు (ఎవర్‌గ్రాండే వంటివి) కుప్పకూలాయి. చైనాలో కుటుంబాల సంపదలో 70 శాతం గృహాల రూపంలోనే ఉండటంతో, గత ఆరేళ్లుగా కొనసాగుతున్న ఈ పతనం వినియోగాన్ని, ప్రజల సంపదను దెబ్బతీస్తోంది. ఇది 1990లలో జపాన్ ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభాన్ని గుర్తుచేస్తోందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. అమెరికాలో మాంద్యం కాస్త నెమ్మదిగా ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ధరలు తగ్గాయి. 2019లో సగం ఇళ్లను కొనుగోలు చేయగలిగిన కుటుంబాలు, ఇప్పుడు కేవలం నాలుగో వంతు ఇళ్లను మాత్రమే కొనగలిగే స్థితిలో ఉన్నాయంటే అక్కడ కొనుగోలు శక్తి ఎంతగా దెబ్బతిన్నదో అర్థం చేసుకోవచ్చు.

భారతదేశంలోనూ ఈ రంగంలో మందగమన సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నైట్ ఫ్రాంక్ నివేదిక ప్రకారం, 2026 మొదటి త్రైమాసికంలో అమ్మకాలు 4% తగ్గాయి. ముఖ్యంగా రూ.1 కోటి లోపు బడ్జెట్ ఇళ్ల అమ్మకాలు బలహీనపడ్డాయి. అయితే, లగ్జరీ ఇళ్ల విభాగం మాత్రం కొంత బలంగానే ఉంది. దేశవ్యాప్తంగా అమ్ముడుకాని ఇళ్ల నిల్వలు పెరుగుతున్నాయి. ఈ నిల్వలను ఖాళీ చేయడానికి ఇప్పుడు సుమారు 6 త్రైమాసికాలు పడుతుండటం ఆందోళన కలిగించే అంశం. 2023 చివర్లో గరిష్ఠ స్థాయికి చేరిన గృహ రుణ వడ్డీ రేట్లు కాస్త తగ్గినా, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల వల్ల పెరిగిన ఇంధన, రవాణా ఖర్చులు ఆ ప్రయోజనాన్ని నీరుగార్చుతున్నాయి. దీంతో రుణ గ్రహీతలపై భారం తగ్గడం లేదు. వడ్డీ రేట్ల తగ్గింపు ఈ రంగానికి ఊరటనిచ్చినా, భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా అది ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

# హెల్తీగా ఉండాలంటే ఈ పనులు చేయద్దు!




మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద మాత్రమే కాదు, ఆ ఆహారాన్ని దేనిలో నిల్వ చేస్తున్నాం అనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ప్లాస్టిక్ కంటైనర్లు చూడటానికి సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, కొన్ని రకాల ఆహార పదార్థాలతో అవి జరిపే రసాయన చర్యలు మనల్ని అనారోగ్యానికి గురిచేస్తాయి. కేవలం ఆహారమే కాదు, విలువైన వస్తువులు కూడా ప్లాస్టిక్ వల్ల పాడైపోయే అవకాశం ఉంది. మన వంటిల్లు అంటేనే రకరకాల ప్లాస్టిక్ డబ్బాల నిలయం. రంగురంగుల ప్లాస్టిక్ కంటైనర్లు తక్కువ ధరకే లభించడమే కాకుండా, పగిలిపోవనే నమ్మకంతో మనం వాటిని విరివిగా ఉపయోగిస్తుంటాం. అయితే, మనకు తెలియకుండానే ఈ ప్లాస్టిక్ డబ్బాలు మన ఆరోగ్యానికి, మనం దాచుకునే వస్తువులకు తీరని ముప్పు కలిగిస్తున్నాయి. వండని మాంసం : పచ్చి మాంసాన్ని ప్లాస్టిక్ డబ్బాల్లో ఉంచడం వల్ల బ్యాక్టీరియా త్వరగా వృద్ధి చెంది కాలుష్యానికి దారితీస్తుంది. దీనికి బదులుగా గాలి చొరబడని మూత ఉన్న గాజు పాత్రలను వాడటం సురక్షితం. వేడి ఆహారాలు : వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ లో ఉంచినప్పుడు, అధిక వేడి కారణంగా ప్లాస్టిక్ లోని హానికరమైన రసాయనాలు ఆహారంలోకి విడుదల అవుతాయి. ఆహారాన్ని పూర్తిగా చల్లబరిచిన తర్వాతే నిల్వ చేయాలి. టొమాటో సాస్, కూరలు : టమాటలో ఉండే ఆమ్లతత్వం ప్లాస్టిక్ తో చర్య జరిపి మరకలను, వాసనను కలిగిస్తుంది. దీనివల్ల కెమికల్ లీచింగ్ జరిగే ప్రమాదం ఉంది.పండ్లు, ఆకుకూరలు : బెర్రీలు, సిట్రస్ పండ్లు, ఆకుకూరలను ప్లాస్టిక్ లో ఉంచినప్పుడు తేమ పెరిగి అవి త్వరగా బూజు పడతాయి. వీటికి వెంటిలేషన్ ఉన్న పాత్రలు ఉత్తమం.జిడ్డు పదార్థాలు : నూనె, నెయ్యి వంటి కొవ్వు పదార్థాలు ప్లాస్టిక్ తో స్పందించి ఆహారాన్ని కలుషితం చేస్తాయి.ఆహారేతర వస్తువులపైనా ప్రభావం కేవలం కిచెన్ ఐటమ్స్ మాత్రమే కాదు.. పుస్తకాలు, తోలు వస్తువులు), ఫోటోలను ప్లాస్టిక్ పెట్టెల్లో ఉంచడం వల్ల తేమ చేరి అవి వంగిపోవడం లేదా మసకబారడం జరుగుతుంది. కొవ్వొత్తులను ప్లాస్టిక్ లో ఉంచితే ఎండ వేడికి అవి కరిగి ఆకారాన్ని మార్చుకుంటాయి. గాజు పాత్రలు : ఇవి రసాయన రహితమైనవి, వేడిని తట్టుకోగలవు మరియు శుభ్రం చేయడం సులభం.

# పొద్దునే వేడి నీళ్లు తాగితే అద్భుతాలు జరుగుతాయా?



ఖరీదైన మందులు, సప్లిమెంట్స్ కంటే ప్రకృతి సిద్ధమైన ఇటువంటి చిన్న మార్పులు మన ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతాయి. టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది వ్యూస్ సంపాదిస్తున్న ఈ వీడియోలలో ప్రజలు ఉదయాన్నే వేడి నీళ్లు తాగడం, వేడి అల్పాహారం తీసుకోవడం మరియు చిన్నపాటి వ్యాయామాలు చేయడం కనిపిస్తుంది. దీనిని 'న్యూలీ చైనీస్' అని కూడా పిలుస్తున్నారు. నేటి కాలంలో సోషల్ మీడియా ప్రభావం ఎంతగా ఉందంటే, వేల ఏళ్ల నాటి సంప్రదాయాలు కూడా సరికొత్త 'ట్రెండ్స్' రూపంలో మన ముందుకు వస్తున్నాయి. 21 ఏళ్ల మరియమ్ ఖాన్ లాంటి ఎంతోమంది యువత ఇప్పుడు ఖరీదైన స్కిన్ కేర్ ప్రోడక్ట్స్ లేదా కఠినమైన వర్కవుట్స్ జోలికి వెళ్లకుండా.. ఒక చిన్న అలవాటును పాటిస్తున్నారు. అదే 'ఉదయాన్నే వేడి నీళ్లు తాగడం'. చైనా సంప్రదాయ వైద్యం మరియు మన ఆయుర్వేదంలో ఎప్పటి నుంచో ఉన్న ఈ విధానం, ఇప్పుడు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో 'చైనా మ్యాక్సింగ్' పేరుతో వైరల్ అవుతోంది. వేల సంవత్సరాలుగా చైనీస్ మెడిసిన్, మన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాల్లో వేడి నీటికి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఉదయాన్నే వేడి నీరు తాగడం వల్ల శరీరంలోని జీర్ణవ్యవస్థ యాక్టివేట్ అవుతుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. వేడి నీరు శరీర ఉష్ణోగ్రతను స్వల్పంగా పెంచుతుంది, దీనివల్ల చెమట పట్టి శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి, శరీరమంతటా రక్త ప్రసరణ మెరుగ్గా జరుగుతుంది. ఇది కండరాల నొప్పులను కూడా తగ్గిస్తుంది. ప్రస్తుతం యువత ఈ పాత పద్ధతులకు ఆధునిక మెరుగులు దిద్దుతోంది. కేవలం నీళ్లే కాకుండా, వేడి వేడి అల్పాహారం తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుందని వారు నమ్ముతున్నారు. ఈ వీడియోలు చూసి ఆధునిక యువత తమ జీవనశైలిని మార్చుకుంటున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం మారుతున్న ఫ్యాషన్ కాదు. చల్లటి నీటి కంటే గోరువెచ్చని నీరు శరీరానికి ఎక్కువ మేలు చేస్తుందని సైన్స్ కూడా అంగీకరిస్తోంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. అయితే, నీరు మరీ ఎక్కువగా మరిగించినది కాకుండా, గొంతుకు హాయిగా ఉండేలా 'గోరువెచ్చగా' ఉండటం ముఖ్యం. మరి మీరు కూడా రేపటి నుండి ఈ 'హాట్ వాటర్ ఛాలెంజ్' మొదలుపెడతారా?

# పుచ్చకాయ, దోసకాయ ఎండాకాలంలో బాడీకి ఏది మంచిది?



ఎండలు మండిపోతున్నాయి. బానుడి భగభగలకు శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతోంది. ఈ సమయంలో మనకు తక్షణమే గుర్తొచ్చేవి పుచ్చకాయ, కీర దోసకాయ. ఈ రెండింటిలోనూ నీటి శాతం ఎక్కువే, పోషకాలూ ఎక్కువే. పోషకాల పోరాటం: పుచ్చకాయ, దోసకాయ రెండూ శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంలో దిట్ట. కానీ వాటిలోని పోషక విలువలు వేరుగా ఉంటాయి. దోసకాయలో విటమిన్ కె, సి తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల బలానికి, గుండె ఆరోగ్యానికి, మలబద్ధకం తగ్గించడానికి ఎంతగానో తోడ్పడతాయి. పుచ్చకాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉంటాయి. సోడియం తక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది ఒక వరం. నీటి శాతం: హైడ్రేషన్ విషయానికి వస్తే రెండూ అద్భుతమే. అయితే సాంకేతికంగా చూస్తే పుచ్చకాయ కంటే దోసకాయలో నీటి శాతం ఎక్కువ. దోసకాయలో సుమారు 95శాతం నుంచి 96శాతం వరకు నీరు ఉంటే పుచ్చకాయలో 92శాతం ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇవి రెండూ మంచి ఆప్షన్లే. వీరు జాగ్రత్తగా ఉండాలి: అమృతం లాంటి పండ్లే అయినప్పటికీ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తినే ముందు ఆలోచించాలి. షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారు, కిడ్నీ, తీవ్రమైన జీర్ణ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట నిద్ర పట్టని వారు దోసకాయ తినకపోవడమే ఉత్తమం. ఆస్తమా, సైనస్, తరచుగా జలుబు చేసే వారు ఈ రెండింటిని పరిమితంగా తీసుకోవాలి లేదా మానుకోవాలి. బడ్జెట్ ఫ్రెండ్లీ ఏది?: ఆర్థికంగా చూస్తే పుచ్చకాయ కంటే దోసకాయ కొనడం, నిల్వ చేయడం సులభం. దోసకాయలో వ్యర్థ భాగం తక్కువగా ఉంటుంది. దీనిని ఫ్రిజ్ లేకుండా కూడా కొంతకాలం నిల్వ చేయవచ్చు. అదే పుచ్చకాయ అయితే పరిమాణం పెద్దదిగా ఉండటం వల్ల ఖర్చు కూడా ఎక్కువే. ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేని వారు ఈ వేసవిలో ఒక రోజు పుచ్చకాయ, ఒక రోజు దోసకాయ మార్చి మార్చి తీసుకోవడం వల్ల గరిష్ట ప్రయోజనాలు పొందవచ్చు. అయితే పండ్లను రసంగా తాగడం కంటే ముక్కలుగా కోసుకుని తినడమే ఆరోగ్యానికి అత్యుత్తమం.



# ఎండాకాలం ఓ గ్లాసు తాగితే కూల్ కూల్..

వేడి వాతావరణంలో అలసట, డీహైడ్రేషన్ సమస్యలతో పాటు జీర్ణ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి బార్లీ నీరు ఒక సులభమైన, ప్రభావవంతమైన సహజ పరిష్కారం.. ఈ పురాతన ఆయుర్వేద పానీయం శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే డీహైడ్రేషన్, జీర్ణ సమస్యలు, అనేక ఇతర ఆరోగ్య సవాళ్లకు బార్లీ నీరు ఒక పురాతన, సహజసిద్ధమైన, ప్రభావవంతమైన పరిష్కారం. ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడమే కాకుండా, సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వాస్తవానికి బార్లీ నీరు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలతో (మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, ఐరన్) నిండిన అద్భుతమైన ఆరోగ్య పానీయం.. ఇది మూత్రపిండాల ఆరోగ్యం, బరువు తగ్గడం, షుగర్ నియంత్రణ.. శరీరాన్ని డీటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది.

బార్లీ నీరు ఆరోగ్య ప్రయోజనాలు:జీర్ణక్రియ మెరుగుపడుతుంది: బార్లీ నీటిలో అధికంగా ఉండే డైటరీ ఫైబర్ ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌ను ప్రోత్సహిస్తుంది, ప్రేగు కదలికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది.. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మధుమేహులు లేదా రక్తంలో చక్కెర నియంత్రణకు ప్రయత్నిస్తున్న వారికి ఇది చాలా ప్రయోజనకరమైనది. కొలెస్ట్రాల్ నియంత్రణ: బార్లీ నీరు శరీరం నుండి బైల్ యాసిడ్‌ను తొలగించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయం కొత్త బైల్ యాసిడ్‌ను తయారుచేయడానికి ఎక్కువ కొలెస్ట్రాల్‌ను ఉపయోగించేలా చేయడం ద్వారా మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. మూత్రనాళ ఆరోగ్యం: ఇది సహజమైన మూత్రవిసర్జనకారిగా పనిచేస్తుంది.. మూత్ర ఉత్పత్తిని పెంచుతుంది. మూత్ర నాళాల నుండి విష పదార్థాలు, బ్యాక్టీరియాను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కాలేయానికి కూడా మేలు చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు బార్లీ నీటిలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవ సమతుల్యత, కండరాల పనితీరుకు చాలా అవసరం. వేడి వాతావరణం, శారీరక శ్రమ లేదా వ్యాయామం వల్ల కోల్పోయే ఎలక్ట్రోలైట్లను భర్తీ చేయడంలో ఇది సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, బార్లీ నీరు వాత, పిత్త, కఫ అనే త్రిదోషాలను సమతుల్యం చేయగలదు. బార్లీ నీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి సులభమైన, పోషకాలతో నిండిన పానీయం. ఇది డీహైడ్రేషన్ నుండి జీర్ణక్రియ వరకు, కొలెస్ట్రాల్ నియంత్రణ నుండి ఎలక్ట్రోలైట్ సమతుల్యత వరకు అనేక

# మోడీ స్టేడియంలో ఫైనల్ పోరు.. IPL 2026 కప్ కొట్టేది ఆర్సీబీనా.. గుజరాతా?



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ దునియాలో #IPL2026Final ఫీవర్ పీక్స్‌కు చేరుకుంది. లీగ్ స్టేజ్‌లో చెరో 18 పాయింట్లతో సమజ్జజ్జీలుగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , గుజరాత్ టైటాన్స్ ) జట్లు ఇప్పుడు నరేంద్ర మోడీ స్టేడియంలో ఐపీఎల్ ట్రోఫీ కోసం అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. క్వాలిఫైయర్ 1లో గుజరాత్‌ను 92 రన్స్ తేడాతో ఓడించి ఆర్సీబీ నేరుగా ఫైనల్ చేరితే.. గుజరాత్ మాత్రం క్వాలిఫైయర్ 2లో రాజస్థాన్‌ను మట్టికరిపించి హోమ్ గ్రౌండ్‌లో ఫైనల్ ఫైట్‌కు రెడీ అయింది. మరి ఈ రాత్రికి గెలిచేదెవరో ఇప్పుడు చూద్దాం..

**టాస్ గెలిచేది ఎవరు?:**

మరీ కొన్ని గంటల్లో ప్రారంభమయ్యే మ్యాచ్‌లో టాస్ గెలిచే లక్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB)కే ఎక్కువ ఉందని ఏఐ ప్రిడిక్షన్లు చెప్తుంది. టాస్ గెలిచిన కెప్టెన్ మొదట బౌలింగ్ ఫస్ట్ తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఐపీఎల్ 2026 ట్రెండ్ ప్రకారం.. సెకండ్ ఇన్నింగ్స్‌లో టార్గెట్ ఎంతో తెలిస్తే ఛేజింగ్ ఈజీ అవుతుంది. పైగా అహ్మదాబాద్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌లో 'మంచు' .కురిసే అవకాశం ఉండటంతో బౌలింగ్ చేయడం కష్టమైతది. గుజరాత్ టైటాన్స్ గతంలో చెన్నై (CSK) చేతిలో ఫైనల్ ఓడిపోయినప్పుడు మొదట బ్యాటింగ్ చేసింది. కాబట్టి టాస్ గెలిస్తే గుజరాత్‌ను బ్యాటింగ్‌కు దించి దెబ్బకొట్టాలని ఆర్సీబీ ప్లాన్ చేస్తుంది.

**కప్పు కొట్టేది ఆర్సీబీనేనా?:**

ఈ రాత్రి జరిగే ఫైనల్ ఫైట్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) కే గెలిచే అవకాశాలు మస్త్ ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ వైపే లెక్కలన్నీ మొగ్గు చూపుతున్నాయి. ఐపీఎల్ హిస్టరీ ప్రకారం క్వాలిఫైయర్ 1 గెలిచిన జట్టు ఫైనల్ మ్యాచ్ గెలిచే ఛాన్స్ 80 శాతం ఉంది. క్వాలిఫైయర్ 1లో గుజరాత్‌ను ఆర్సీబీ చితక్కొట్టింది కాబట్టి ఆ కాన్ఫిడెన్స్ వేరే లెవెల్. గత ఏడాది రజత్ పటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ తమ ఫస్ట్ ఐపీఎల్ కప్పు కొట్టింది. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ చేసి వరుసగా రెండోసారి ట్రోఫీని బెంగళూరుకు పట్టుకెళ్లాలని చూస్తున్నారు. మరోవైపు, గుజరాత్‌కు హోమ్ అడ్వాంటేజ్ ఉన్నా.. ఆర్సీబీ ఉన్న ఫామ్, దొరికిన రెస్ట్ చూస్తుంటే కప్పు వాళ్లదే అనిపిస్తుంది. ఐనా టాస్ పడిందాక ఏం చెప్పలేం.. ఈ రాత్రికి నరేంద్ర మోడీ స్టేడియంలో పూనకాలు లోడింగ్..

**ఇరు జట్ల అంచనా:**

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB):** వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, రసీఖ్ సలామ్ దార్, జాకబ్ డఫీ.

**ఇంపాక్ట్ ప్లేయర్: రొమారియో షెపర్డ్**

**గుజరాత్ టైటాన్స్ (GT):** సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), నిశాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, జేసన్ హోల్డర్, రషీద్ ఖాన్, కగిసో రబడా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షద్ ఖాన్ / సాయి కిషోర్.

ఇంపాక్ట్ ప్లేయర్: రాహుల్ తెవాటియా

# అతనో స్పెషల్ ట్యాలెంట్.. లైన్ అండ్ లెంగ్త్ పసిగట్టడంలో దిట్ట: వైభవ్ బ్యాటింగ్‌కు సచిన్ ఫిదా!





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ ఒక అసాధారణమైన, ప్రత్యేకమైన ప్రతిభావంతుడని కొనియాడాడు. బంతి లైన్ అండ్ లెంగ్త్‌ను ముందుగానే పసిగట్టి, మైదానంలో నచ్చిన చోటికి తరలించే అతని నైపుణ్యానికి తాను ముగ్ధుడనయ్యానని సచిన్ పేర్కొన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ సూర్యవంశీ, 237.31 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించి సంచలనం సృష్టించాడు. ఈ క్రమంలో 72 సిక్సులు బాది, ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సులు (59) కొట్టిన క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టాడు.

ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సచిన్ మాట్లాడుతూ.. "అందరూ వైభవ్ సూర్యవంశీ గురించే మాట్లాడుకుంటున్నారు. నేను అతని బ్యాటింగ్ చూశాను. అది అద్భుతంగా ఉంది. అతను నిజంగా చాలా ప్రత్యేకమైన ఆటగాడు. కేవలం బంతిని బలంగా బాదడమే కాదు, అతని మణికట్టును ఉపయోగించే తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. గ్రౌండ్‌లో అన్ని వైపులా ఆడాలంటే మంచి రిస్ట్ వర్క్ అవసరం. అతను బంతిని గుడ్డిగా బాదడం లేదు. మిగతా వారికంటే ముందుగా లైన్ అండ్ లెంగ్త్‌ను గ్రహించి, అలవోకగా బౌండరీ లైన్ దాటిస్తున్నాడు" అని వివరించాడు.

**యువ ఆటగాడికి సచిన్ కీలక సలహా**

ఈ సందర్భంగా యువ ఆటగాడికి సచిన్ ఒక ముఖ్యమైన సలహా కూడా ఇచ్చాడు. "నేను అతనికి చెప్పేది ఒకటే, నువ్వు నువ్వుగానే ఉండు. కెరీర్‌లో ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. సమస్యలు అనేవి కెరీర్ చివరి రోజు వరకు, ఆఖరి బంతి ఎదుర్కొనే వరకు ఉంటాయి. బౌలర్ ప్రతి బంతికీ ఒక ప్రశ్న సంధిస్తాడు, దానికి నువ్వు ఎలాంటి పరిష్కారాలు కనుక్కుంటావనేదే ముఖ్యం. అతను చాలా ఆత్మవిశ్వాసంతో కనబడుతున్నాడు. అతని సహజమైన ఆటతీరును మార్చాలనుకోవడం లేదు" అని అన్నాడు. భవిష్యత్తులో వైభవ్ భారత టెస్ట్ జట్టుకు ఆడాలని తాను కోరుకుంటున్నట్లు సచిన్ తెలిపాడు. అయితే, ఈ యువ ప్రతిభపై అభిమానులు, నిపుణులు ఎలాంటి అంచనాల ఒత్తిడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశాడు. అతని ఆటను ప్రోత్సహించి, ఆస్వాదించాలని, సెలక్షన్ బాధ్యతలను సెలక్టర్లకే వదిలేయాలని సూచించాడు. వైభవ్ గురించి సచిన్ మాట్లాడటం ఇది మొదటిసారి కాదు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ 97 పరుగుల వద్ద అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పుడు కూడా సచిన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశంసించాడు. "వైభవ్ బ్యాట్ స్వింగ్ అద్భుతంగా ఉంది. ముఖ్యంగా కాళ్ల మీదకు వచ్చే బంతుల కోసం ఫ్రంట్ ఫుట్‌ను తెలివిగా క్లియర్ చేసుకుని, స్వేచ్ఛగా సిక్సులు కొట్టే తీరు అమోఘం" అని పోస్ట్ చేశాడు.

# ఫైనల్ కూడా మామూలు గేమే.. గతేడాది జ్ఞాపకాలే మా బలం: ఆర్సీబీ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ఫైనల్ సమరానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే టైటిల్ పోరును ఒక 'మామూలు గేమ్'గానే పరిగణిస్తున్నామని, ఎలాంటి ఒత్తిడికి లోనవడం లేదని స్పష్టం చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న తమ జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని తెలిపాడు. ఈ సీజన్‌లో ఆర్సీబీ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. లీగ్ దశలో టేబుల్ టాపర్‌గా నిలిచి, క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌పై 92 పరుగుల భారీ తేడాతో గెలిచి నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్ నేపథ్యంలో ఆర్సీబీ విడుదల చేసిన ఓ వీడియోలో పాటిదార్ మాట్లాడాడు. "వరుసగా రెండోసారి ఫైనల్ ఆడుతుండటం, అదీ గతేడాది కప్ గెలిచిన ఇదే మైదానంలో కావడం చాలా సంతోషంగా ఉంది. గతేడాదికి సంబంధించిన ఎన్నో మధుర జ్ఞాపకాలు ఇక్కడ ఉన్నాయి. ఇది ఫైనల్, పెద్ద వేదిక అని తెలుసు. కానీ నా వరకు ఇదొక సాధారణ మ్యాచ్ మాత్రమే" అని అన్నాడు. భారీ అంచనాలున్న మ్యాచ్‌ను కూడా సాధారణ మ్యాచ్‌లాగే తీసుకోవడం తనకు అలవాటని పాటిదార్ వివరించాడు.

"నేను ఎప్పుడూ వర్తమానంలో ఉండటానికే ప్రయత్నిస్తాను. ఇది ఫైనల్ కదా, ఏం జరగబోతోంది, ఫలితం ఎలా ఉంటుంది అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించను. ఫలితంతో సంబంధం లేకుండా ప్రశాంతంగా ఉండాలనుకుంటున్నాను" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జట్టుగా ఆడిన తీరు గర్వంగా ఉందని, ప్రతీ ఒక్కరూ జట్టు కోసం తమ వంతు కృషి చేశారని కొనియాడాడు.

కోచ్ ఆండీ ఫ్లవర్ కూడా కెప్టెన్ మాటలతో ఏకీభవించాడు. "వరుసగా ఫైనల్స్‌కు చేరడం గొప్ప విషయం. ఇక్కడికి చేరుకోవడానికి కుర్రాళ్లు చాలా కష్టపడ్డారు. ఈ లీగ్‌లో టేబుల్ టాపర్‌గా నిలవడానికి ఎంతో ధైర్యం కావాలి. అయితే, ఇంకా చేయాల్సింది మిగిలే ఉంది" అని అన్నాడు. ఒత్తిడి పెరిగినప్పుడు విషయాలను సింపుల్‌గా ఆలోచించడం మంచిదని, ఫైనల్‌లో ఆటగాళ్లు అదే వ్యూహంతో బరిలోకి దిగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు.

మరి కొన్ని గంటల్లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే ఫైనల్‌లో గెలిచి, వరుసగా రెండోసారి టైటిల్ సాధించి, ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనత సాధించిన మూడో జట్టుగా నిలవాలని ఆర్సీబీ పట్టుదలగా ఉంది.

# పారడైజ్ కి పాన్-ఇండియా రేసులో భారీ పోటీ!

నేచురల్ స్టార్ నానికి ఇంకా సరైన పాన్ ఇండియా హిట్ పడలేదు. -దసరా-తో ఓ అటెంప్ట్ చేసాడు గానీ అది రీజనల్ గానే కనెక్ట్ అయింది. పాన్ ఇండియాలో అనుకున్నంత గొప్ప ఫలితాలు సాధించలేదు. కానీ -దసరా- విజయం మాత్రం నాని కెరీర్ లో ఓ మైలు రాయి అనే చెప్పాలి. అదే కాన్ఫిడెన్స్ తో మరోసారి శ్రీకాంత్ ఓదెలతో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరి కాంబినేషన్ లో -ది ప్యారడైజ్- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నాని కెరీర్‌లోనే అత్యధికంగా 150 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోన్న చిత్రమిది. ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి. ఈ ఈ హై-వోల్టేజ్ చిత్రంతో నాని పాన్-ఇండియా స్థాయిలో తన మార్కెట్ పరిధిని మరింత విస్తరించుకోవాలని పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. అన్ని పనులు పూర్తి చేసుకుని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మొదటి రోజే ఏకంగా 100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే టార్గెట్ గా చిత్ర బృందం ప్రమోషన్స్, థియేట్రికల్ ప్లానింగ్‌ను సిద్ధం చేస్తోంది. మీడియం రేంజ్ హీరో స్థాయి నుండి గ్లోబల్ లీగ్‌లోకి అడుగుపెడుతున్న నానికి 100 కోట్ల ఓపెనింగ్స్ టార్గెట్ అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా చెప్పొచ్చు. అయితే ఈ కలల రికార్డును అందుకోవడం అంత సులువు కాదని ఇండస్ట్రీ సమీకరణాలు చెప్తున్నాయి. -పారడైజ్- విడుదలకు సరిగ్గా వారం రోజుల ముందు అంటే ఆగస్టు 14న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య



నటించిన క్రేజీ మూవీ -విశ్వనాథ్ అండ్ సన్స్- థియేటర్లలోకి రానుంది. వారం రోజుల గ్యాప్ ఉన్నప్పటికీ ఇప్పటికే -కరుపు- చిత్రంతో 250 కోట్ల క్లబ్‌లో చేరిన సూర్య బాక్సాఫీస్ రేంజ్ తమిళనాడుతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఉంటుంది. ఆగస్టు 21 నాటికి కూడా తమిళ మార్కెట్లో సూర్య సినిమా హోల్డ్ బలంగా ఉండే అవకాశం ఉండటంతో నాని చిత్రానికి అక్కడ థియేటర్ల కేటాయింపు - ఓపెనింగ్స్ పరంగా గట్టి పోటీ తప్పేలా లేదు. తమిళనాడు మాత్రమే కాదు. మాలీవుడ్ మార్కెట్లో కూడా -పారడైజ్- చిత్రానికి పెను సవాల్ తప్పడం లేదు. ఈ సినిమా విడుదలకు సరిగ్గా ఒక్క రోజు ముందు అంటే ఆగస్టు 20న మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. దుల్కర్ సల్మాన్ మోస్ట్ అవేటెడ్ మూవీ -ఐయామ్ గేమ్-, పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న-ఖలీఫా- చిత్రాలు ఒకే రోజు విడుదలవుతుండటంతో కేరళ బాక్సాఫీస్ వద్ద ఉత్కంఠ నెలకొంది. ఈ రెండు భారీ మలయాళ చిత్రాల పోటీ కారణంగా కేరళ వ్యాప్తంగా ఉన్న ప్రధాన థియేటర్లు, మల్టీప్లెక్స్ స్క్రీన్స్ అన్నీ స్థానిక సినిమాలకే దక్కే అవకాశం ఉంది. దీంతో ఆగస్టు 21న రిలీజ్ అయ్యే -పారడైజ్- చిత్రానికి మలయాళ మార్కెట్లో ఆశించిన స్థాయిలో థియేటర్లు దొరకడం కష్టమే. అదే జరిగితే ఓపెనింగ్ డే కలెక్షన్లపై కూడా తీవ్ర ప్రభావం తప్పదు. పాన్-ఇండియా స్థాయిలో 100 కోట్లు మొదటి రోజు సాధించాలంటే సౌత్ లోని అన్ని భాషల నుండి భారీ కాంట్రిబ్యూషన్ అవసరం. కానీ సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తోంది.



కృతి శెట్టి యొక్క అప్రయత్నమైన ఆకర్షణ వైరల్ టెర్రస్ ఫోటోలో మెరిసింది



సాక్షి మాలిక్ డ్రీమ్‌లాక్ ఎత్నిక్ లుక్‌లో స్టన్ చేసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965